PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 233 | విజయవాడ, సోమవారం 27 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Monday 27 March 2023 | Rs

నిఖత్, లవ్లీనాల పసిడి పంచ్

● లోపలి పేజీలో..●

నింగిలోకి ఎగిసిన ఎల్‌విఎం3-ఎం3 రాకెట్

ఒపిఎస్ కోసం పోరుబాట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల రాష్ట్ర సదస్సులో నేతలు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

'ప్రభుత్వోద్యోగికి పెన్షన్ బిక్ష కాదు.. హక్కు... నూతన పెన్షన్ విధానం (ఎన్‌పిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) అమలు చేయాలి. అప్పుడే ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుంది' అని పలువురు నేతలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల రాష్ట్ర స్థాయి సదస్సు ఆదివారం విశాఖ డాబా గార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన జరిగింది. ఈ సదస్సును ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎఐఎస్‌జిఇఎఫ్), ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. 2004 తర్వాత విధుల్లో చేరిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగు లకు ఆశనిపాతంలా పరిణమించిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సదస్సు తీర్మానించింది. ప్రధాన వక్త, ఎఐఎస్‌జిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీకుమార్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వోద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న పోరాటాలను వివరించారు. బిజెపి ముసుగులో ఆర్‌ఎస్‌ఎస్ పాలనే కొనసాగుతోందన్నారు. హిందుత్వాన్ని ఎవరు విమర్శించినా వారిపై మోడీ సర్కారు ఉక్కుపాదం మోపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడైతే ఉద్యోగుల పెన్షన్‌పై ప్రభుత్వాలు మితిమీరి జోక్యం చేసుకున్నాయో తదుపరి ఎన్నికల్లో ఆయా ప్రభుత్వాలు చరిత్ర పుటల్లో కలిసిపోయిన ఉదంతాలు ప్రపంచ దేశాల్లో ఉన్నాయన్నారు. ప్రత్యేక అతిథి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలోనే ముంబయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారంపాటు సమ్మె చేసిన ఘన చరిత్ర భారతీయ కార్మిక వర్గానికి ఉందని గుర్తు చేశారు. నాటి విశాఖ ఉక్కు ఉద్యమం, నేటి ఉక్కు పరిరక్షణ పోరాటం, రైతు పోరాటాలను ఆయన ప్రస్తావించారు. గౌరవ అతిథి, ఎపి జెఎసి చైర్మన్, ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులకు మూడు డిఎలు బకాయిపడ్డ వారు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎద్దేవా చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం అదే పంథా అవలంభించడం సబబుకాదన్నారు. ఉద్యోగుల ఉగ్రత ప్రభుత్వాధినేతల మనుగడకు మంచిది కాదన్న చరిత్ర పాఠాలను నేటి పాలకులు తెలుసుకోవాలని సూచించారు. ఎఐఎస్‌జిఇఎఫ్ ఎపి-తెలంగాణ యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎ.అజీజ్ మాట్లాడుతూ దేశంలో అదానీకి మోడీ సర్కారు ప్రజల సంపదను ఎలా దోచిపెట్టిందో వివరించారు. హర్షద్ మెహతా గుత్తాధిపత్యంతో స్టాక్ ఎక్స్ఛేంజ్ అతలాకుతలం వంటి అంశాలను ప్రస్తావించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రెడ్డి వెంకటరావు మాట్లాడుతూ దేశంలో కార్పొరేటీకరణను వ్యతిరేకించాలన్నారు. కారుణ్య నియామకాలపై షరతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు మొదటి నుంచీ పాత పెన్షన్ విధానానికి కట్టుబడి ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు జరుపుతూ నిర్ణయం తీసుకుందని, నూతన పెన్షన్ స్కీమ్‌ను తీసుకొచ్చిన కాంగ్రెస్ నేడు తాను పాలిస్తున్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు జరుపుతూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

ఐక్య పోరాటాలతో ఒపిఎస్‌ను సాధించి తీరుతామన్నారు. సదస్సులో ఎఐడిఇఎఫ్, ఎన్‌ఎఫ్‌పిఇ, ఎఐఎస్‌జిఇ, ఐటిఇఎఫ్, ఎన్‌సిఇ, సిసిజిఇ అండ్ డబ్ల్యు, ఎన్‌ఎడిసిఇయు, నేవల్ డాక్‌యార్డ్, ఎన్‌ఎడి, ఎన్‌ఎస్‌టిఎల్, ఎస్‌బిసి, డిజిఎన్‌పి, ఎంఇఎస్ తదితర రక్షణ రంగ సంస్థలు, పౌర, ఉద్యోగ సంఘాల నాయకులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న శ్రీకుమార్, వేదికపై సిహెచ్.నర్సింగరావు, బండి శ్రీనివాసరావు, పలు సంఘాల నేతలు

సాబ్జీ అరెస్టు ఉపాధ్యాయ వర్గాన్ని అవమానించడమే

- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ అరెస్టు చేయడం రాష్ట్రంలోని మొత్తం ఉపాధ్యాయ వర్గాన్ని అవమానించడమేనని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. ఈ మేరకు వి బాలసుబ్రహ్మణ్యం, కెఎస్ లక్ష్మణరావు, వై శ్రీనివాసులు రెడ్డి, ఐ వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ ఆదివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వం తననీడను చూసి తానే భయపడుతూ ప్రతి ఒక్కరినీ అనుమానిస్తోందని విమర్శించారు. పోలీసుల్ని పావులుగా వాడుకొని విచక్షణా రహితంగా అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో వందిమాగధులకు తప్ప అవకాశమే ఉండరాదన్నట్టు ఆంక్షలు విధిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి దెందులూరు పర్యటనకు అతిథిగా ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించి, ఆ తర్వాత పై నుంచి ఉత్తర్వులు వచ్చాయని జిల్లా పోలీసులు సాబ్జీని గృహ నిర్బంధం చేశారని పేర్కొన్నారు. ప్రతిదానిని డిజిపి కార్యాలయమో, ముఖ్యమంత్రి కార్యాలయమో శాసిస్తోందని విమర్శించారు. ప్రోటోకాల్‌నూ ఉల్లంఘించాలని అధికారులను ఆదేశిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అన్న స్పృహ కూడా ఈ ప్రభుత్వం కోల్పోయిందని తెలిపారు. ఇది సభ్యుడి ప్రివిలేజ్‌కు సంబంధించిన అంశమని, హక్కుల్ని కాలరాసే అధికారాన్ని ఏ రాజ్యాంగమూ అధికారులకు కట్టబెట్టలేదని పేర్కొన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ప్రజాకోర్టులో నిలబెట్టడమే కాకుండా ప్రివిలేజ్ కమిటీకి దీనిని తీసుకెళ్తామని హెచ్చరించారు.

'ఎల్‌విఎం3-ఎం3' విజయవంతం

మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధం : ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి శనివారం ఉదయం 9.20 గంటలకు జరిపిన ఎల్‌విఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. యుకెకు చెందిన 36 ఉపగ్రహాలను భూమికి దగ్గరలోని 450 కిలోమీటర్ల ఎత్తు కక్ష్యలో నిలిపారు. ప్రయోగం అనంతరం 34 నిమిషాలకు మొదటి 16 ఉపగ్రహాలను కక్ష్యలో వదిలిపెట్టారు. మిగిలిన 20 ఉపగ్రహాలను 1.37 గంటలకు నిర్దిష్ట కక్ష్యలోకి పంపారు. రాకెట్ ప్రయోగ విజయం ఇస్రో స్థాయిని మరింత ఉన్నత స్థాయికి పెంచింది. దీంతో, ఇస్రో వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఈ రాకెట్ ఎత్తు 43.5 మీటర్లు. బరువు 643 టన్నులు. 36 ఉపగ్రహాల బరువు 5,805 కిలోలు. రాకెట్‌ను మోసుకెళ్లిన ఉపగ్రహాల బరువు 5.8 టన్నులు. ఇస్రోకు చెందిన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, వన్ వెబ్‌ల మధ్య మొత్తం 72 ఉపగ్రహాలను నింగిలోకి చేర్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా గతేడాది అక్టోబరు 23న మొదటి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చింది. తాజా ప్రయోగంలో మిగతా 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ ఎల్‌విఎం3- ఎం3 రాకెట్ ప్రయోగ విజయం ఒక చారిత్రాత్మకమని అన్నారు. దీనివల్ల ఇస్రోకు వాణిజ్యపరమైన ప్రయోగాల ప్రయోజనాలకు బలం చేకూరిందని తెలిపారు. ఇస్రోకు ఇదొక గర్వకారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతున్నామని, సింగపూరుకు చెందిన ఉపగ్రహం పిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా ప్రయోగించనున్నామని ఆయన తెలిపారు.

గవర్నర్ నజీర్, సిఎం జగన్ అభినందనలు

36 ఉపగ్రహాలను మోసుకెళ్లే అత్యంత బరువైన పేలోడ్ రాకెట్ మిషన్ ఎల్‌విఎం3-ఎం3 వన్‌వెబ్ ఇండియా-2ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని జగన్ ఆకాంక్షించారు. భారత అంతరిక్ష చరిత్రలో ఈ రోజు ఒక ముఖ్యమైన మైలురాయిగా ఎప్పటికీ గుర్తుండిపోతుందని ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు.

మంగళూరులో రెచ్చిపోయిన కాషాయ మూకలు

- 'రంగ్ బర్సే' వేదికపై దాడి
- ఆరుగురి అరెస్టు

బెంగళూరు : బిజెపి పాలిత కర్ణాటకలో కాషాయ మూకలు మరోమారు రెచ్చిపోయాయి. మంగళూరులో 'రంగ్ బర్సే' పేరుతో నిర్వహించాల్సిన ఒక సాంస్కృతిక కార్యాక్రమాన్ని భౌతిక దాడులతో హిందూత్వ గూండాలు అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన వేదికను ధ్వంసం చేశారు. ఈ దాడికి సంబంధించి ఇప్పటి వరకు ఆరుగురు భజరంగ్ దళ్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..మంగళూరులోని మరోళిలో 'రంగ్‌బర్సే' పేరుతో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ ఒక వినోద కార్యక్రమం నిర్వహించాల్సివుండేది. అయితే కొంచెం ఆలస్యంగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఆ కొద్ది సేపటికే భజరంగ్ దళ్ కార్యకర్తలు వేదికపై దూసుకొచ్చారు. నిర్వాహకులతో వాదనకు దిగారు. 'ఇలాంటి కార్యక్రమాన్ని అనుమతించం' అంటూ రెచ్చిపోయారు. వేదికను ధ్వంసం చేశారు. 'రంగ్ బర్సే' ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలను చింపివేశారు. కార్యాక్రమాన్ని జరగనీయకుండా అడ్డుకున్నారు. భజరంగ్ దళ్ కార్యకర్తలు సాగించిన ఈ విధ్వంసానికి సంబంధించిన వీడియాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భజరంగ్ దళ్ దాడిపై నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కంకనాడి టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని పోలీస్ కమిషనర్ కులదీప్ కుమార్ ఆర్ జైన్ తెలిపారు. అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే 'రంగ్ బర్సే' నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

స్మార్ట్ దోపిడీ

ఆటోమేటిక్‌గా 'అదనపు' బాదుడు

'పీక్ డిమాండ్' పేరిట జనానికి షాక్

కొత్త నిబంధనలు తీసుకొచ్చిన కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అదనపు లోడు, పీక్ డిమాండ్ పేరిట ప్రజలపై విద్యుత్ భారం మోపాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్ల ద్వారా వినియోగదారులకు తెలియకుండా ఈ భారాలు మోపేందుకు కేంద్రం సిద్ధమైంది. డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో విద్యుత్ వినియోగిస్తే 20శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేయాలని తెలిపింది. అందుకోసం 2025 ఏప్రిల్ 1 నాటికి వ్యవసాయ వినియోగదారులు మినహా అన్ని రకాల కనెక్షన్లకు స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు బిగించాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎలక్ట్రిసిటీ (రైట్ ఆఫ్ కన్స్యూమర్) సవరణ రూల్స్-2023 ముసాయిదాను కేంద్రం తీసుకొచ్చింది. ఈ ముసాయిదాపై ఏప్రిల్ 14 లోపు అభిప్రాయాలు చెప్పాలని రాష్ట్రాలను కోరింది. రాష్ట్రాల అభిప్రాయాల అనంతరం ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు తీసుకునే సమయంలో మనం వాడుకునే విద్యుత్ ఉపకరణాలను బట్టి కిలో వాట్, 2 కిలోవాట్, 3 కిలోవాట్ లోడ్ చొప్పున డిస్కంలు వినియోగదారులకు కనెక్షన్లు ఇస్తాయి. ప్రస్తుతం గృహ వినియోగదారుల నుంచి డిస్కంలు కిలోవాట్ లోడ్‌కు కన్సంషన్ డిపాజిట్ రూ.1750, రెండు కిలోవాట్స్‌కు రూ.3,750 వసూలు చేస్తున్నాయి. వినియోగదారుడు తీసుకున్న లోడ్‌కంటే అదనంగా ఏడాదిలో మూడు నెలలు వాడకం పెరిగితే పెరిగిన కేటగిరీకి మార్చాలని తెలిపింది. గరిష్ట రికార్డు డిమాండ్ (ఎంఆర్‌డి) పేరుతో అదనపు లోడ్‌ను తరువాత ఏడాదిలో పెరిగిన కేటగిరీకి మార్చాలని పేర్కొంది. స్మార్ట్ మీటర్ల ద్వారా దీనిని లెక్కించాలని తెలిపింది. లోడ్ పెరిగితే కేటగిరీ మార్చాలన్న కేంద్రం తీసుకున్న లోడ్ కంటే తగ్గితే ఇవ్వాల్సిన మినహాయింపునకు వెసులుబాటు కల్పించలేదు. ఇది మాత్రం విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం ప్రకారం ఉంటుందని పేర్కొంది. విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో వినియోగదారుల నుంచి 20శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేయాలని కేంద్రం వెల్లడించింది. దీనికోసం టైం ఆఫ్ డే (టిఒడి) విధానాన్ని తీసుకొచ్చింది. 2024 ఏప్రిల్ 1లోపు పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు, ఇతర వినియోగదారులకు 2025 ఏప్రిల్ 1లోపు ఈ విధానాన్ని అమలు చేయాలని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉదయం 6 నుంచి 12 వరకు, సాయంత్రం 6 నుంచి 9 వరకు గరిష్ట డిమాండ్ ఉంటోంది.

తనిఖీలు లేకుండానే జేబులకు చిల్లులు!

కేంద్రం తీసుకొస్తున్న ఈ విధానం వల్ల వినియోగదారుల జేబుకు భారీగా చిల్లుపడుతుంది. వినియోగదారుల వాడకం లోడ్ పెరిగిందనే కారణంతో విద్యుత్ శాఖ అధికారులు గతంలో ఇళ్లల్లోకి చొరబడి అక్రమంగా ఫైన్లు వేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా పట్టణాల్లో విద్యుత్ శాఖ వినియోగదారులను

మిగతా 5లో

అంగీకరించబోం

- పీక్ అవర్స్‌లో విద్యుత్తు ఛార్జీల పెంపుపై తెలంగాణ మంత్రి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

విద్యుత్తు గరిష్ట డిమాండ్ (పీక్ డిమాండ్) వేళల్లో వినియోగించిన విద్యుత్తుకు 20 శాతం ఛార్జీలు పెంచాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన ఆమోదయోగ్యం కాదని తెలంగాణ విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఇది ముమ్మాటికి ఆర్థిక ద్రోహానికి పాల్పడటమేనని అన్నారు. పేదలను విద్యుత్తు వినియోగం నుంచి దూరం చేసేందుకు బిజెపి పన్నిన కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. ఆదివారం ఆయన సూర్యాపేటలో మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీలు పెంచాలని ఇఆర్‌సి సిఫార్సు చేసినా సామాన్యులపై భారం పడుతుందని సిఎం కెసిఆర్ ఒప్పుకోలేదని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే దేశంలో విద్యుత్తు కాంతులు ప్రసరింపజేస్తామని 2014 ఎన్నికల ప్రచారంలో మోడీ ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇస్తోన్న సబ్సిడీలను ఎత్తివేసే క్రమంలోనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలను చీకట్లోకి నెట్టే చర్యలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చరమ గీతంపాడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు.

నిరంకుశ సర్కార్‌ను నిలదీద్దాం

అహంకార విధానాలను ప్రశ్నిద్దాం

మల్లికార్జున ఖర్గే, ప్రియాంక ప్రభృతుల పిలుపు

రాహుల్‌కు సంఘీభావంగా రాజ్‌ఘాట్ వద్ద సత్యాగ్రహ దీక్ష

రాజ్‌ఘాట్ వద్ద సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ తదితరులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న నిరంకుశ చర్యలను సమిష్టిగా నిలదీద్దామని, అధికార అహంకారంతో ఊగిపోతున్న మోడీ సర్కార్‌కు ముకుతాడు వేయాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రభృతులు పిలుపునిచ్చారు. పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు శిక్ష విధించడం, వెనువెంటనే లోక్‌సభలో సభ్యునిగా అనర్హత వేటు వేయడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆయనకు సంఘీభావంగా ఆదివారం నాడు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 'సంకల్ప్ సత్యాగ్రహ' పేరుతో దీక్షలు, నిరసన ప్రదర్శనలు చేపట్టింది. ఢిల్లీలోని మహాత్మాగాంధీ సమాధి (రాజ్‌ఘాట్) వద్ద జరిగిన సత్యాగ్రహ దీక్షల్లో ఖర్గే, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. నీరవ్ మోడీ ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసి) చెందినవారా? మెహుల్ చోక్సీ ఒబిసినా? లలిత్ మోడీ ఒబిసినా? వీళ్లంతా పరారీలో ఉన్న రుణ ఎగవేతదారులు అంటూ నిప్పులు చెరిగారు. నల్లధనంతో పరారైన వ్యక్తుల గురించి మాత్రమే రాహుల్ ప్రస్తావించారన్నారు. ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్నీ కాపాడేందుకు తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనన్నారు. రాహుల్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని బిజెపి ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. రాహుల్ గాంధీకి బాసటగా నిలిచిన ప్రతిపక్ష పార్టీలకు ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు.

గళమెత్తే సమయం ఆసన్నమైంది..

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం గాంధీ కుటుంబంపై నిరంతరం దాడులు చేస్తూ, కాశ్మీర్ పండింట్ల వారసత్వాన్ని అవమానిస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు నెహ్రూ-గాంధీ కుటుంబాన్ని కూడా కేంద్రం విడిచిపెట్టలేదన్నారు. 'మీరు నా సోదరుడు, అమరవీరుని కుమారుడిని ద్రోహి అంటున్నారు, మీర్ జాఫర్‌తో పోలుస్తున్నారు. మీరు ఆయన తల్లిని అవమానించారు. మీ ముఖ్యమంత్రే

మిగతా 5లో

వాకలపూడి - అన్నవరం నాలుగు లైన్ల రోడ్డు

- రూ.1,439 కోట్లతో 40 కిలోమీటర్ల విస్తరణ
- కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో కాకినాడ జిల్లా వాకలపూడి నుండి అన్నవరం వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితీన్ గడ్కరీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీ ప్రకటించారు.

భారతమాల పరియోజన ఫేజ్-1లో భాగంగా, జాతీయ రహదారి 516 ఎఫ్‌లోని జాతీయ రహదారి 16లో వాకలపూడి లైట్ హౌస్ నుండి అన్నవరం వరకు నాలుగు లైన్ల హైవే నిర్మాణం చేపడతామని, అందుకు రూ.1,439.88 కోట్ల మొత్తాన్ని ఆమోదించామని తెలిపారు. ప్రతిపాదిత లే అవుట్ 40.621 కిలోమీటర్ల విస్తరించి, హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో అమలు చేయబడుతుందని పేర్కొన్నారు.

ఇద్దరు రైతులు దుర్మరణం

మిర్చి విక్రయించేందుకు వెళ్తూ కర్ణాటకలో మృత్యువాత

ప్రజాశక్తి- బొమ్మనహాల్

తాము పండించిన మిరపకాయలను కర్ణాటక రాష్ట్రంలో విక్రయించేందుకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన వన్నూరప్ప (60), కేశవ (40), మరో రైతు కలిసి తాము పండించిన 30 బస్తాల మిర్చిని విక్రయించేందుకు ఆదివారం తెల్లవారుజామున బొలెరో వాహనంలో కర్ణాటక రాష్ట్రం బ్యాడిగి పట్టణంలోని మార్కెట్‌కు బయలుదేరారు.

ఆ రాష్ట్రంలోని రాంపురం తాలూకా తమ్మేపల్లి గ్రామం వద్ద వీరి వాహనాన్ని గుర్తు తెలియని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వన్నూరప్ప, కేశవ అక్కడికక్కడే మరణించారు. మరో రైతు అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆయనను స్థానికులు రాంపురం ఆస్పత్రికి తరలించారు. వన్నూరప్పకు భార్య, కుమారుడు, కుమార్తె, కేశన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కర్ణాటక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలను సిఐటియు నాయకులు నాగమణి పరామర్శించారు.

వన్నూరప్ప (ఫైల్)

మార్కెట్ సౌకర్యంలేకే కర్ణాటకకు...

బొమ్మనహాల్ మండలంలో మిర్చిని కొనుగోలు చేసే వారు లేరు. ఒకవేళ కొనుగోలు చేసినా క్వింటాలుకు రూ.25 వేలు మాత్రమే ధర చెల్లిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో మిర్చి క్వింటాలు ధర రూ.30 వేలు నుంచి రూ.40 వేలు వరకు ఉంటోంది. దీంతో, ఈ మండలంలోని రైతులు మిర్చిని కర్ణాటక రాష్ట్రం బ్యాడిగి పట్టణంలోని మార్కెట్ యార్డుకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ప్రభుత్వం స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

పిడుగు పాటుకు పశువుల కాపరి మృతి

ప్రజాశక్తి - గడివేముల (నంద్యాల జిల్లా)
పిడుగుపాటుకు పశువుల కాపరి మృతి చెందిన సంఘటన నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గని గ్రామానికి చెందిన తుమ్మలూరు వెంకటరమణ (33) తన గేదెలు, ఆవులను మేపేందుకు గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో చెట్టు కింద భోజనం చేస్తుండగా ఉరుములు, మెరుపులతో పిడుగులు పడ్డాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటరమణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.
94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

తిరుమల సందర్శకుల కోసం ఉచిత విద్యుత్ బస్సులు

ప్రజాశక్తి -తిరుమల
తిరుమలలో సందర్శకుల కోసం నడుపుతున్న ధర్మరథాల (ఉచిత బస్సుల) స్థానంలో విద్యుత్ బస్సులు నడపనున్నారు. ధర్మరథాల స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు మెగా కంపెనీ అధినేత పది బస్సులను విరాళంగా అందించారు. ఒలెక్ట్రా కంపెనీ తయారు చేసిన సుమారు రూ.15 కోట్ల విలువైన పది బస్సులు ఆదివారం తిరుమలకు చేరుకున్నాయి. బస్సులకు సోమవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం టిటిడికి అందిచనున్నట్లు మెగా, ఒలెక్ట్రా కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు పివి కృష్ణారెడ్డి, కెవి ప్రదీప్ తెలిపారు.

నవమి వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ఈనెల 30నుంచి ఏప్రిల్ 9 వరకు వైఎస్ఆర్ కడపజిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రికను ఆదివారం ఆయన అందజేశారు.

ఎన్‌టిఆర్ శతజయంతి కమిటీకి చంద్రబాబు అభినందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ఎన్‌టిఆర్ శతజయంతి కమిటీ చేస్తున్న కృషికి తమ మద్దతు ఉంటుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కార్యక్రమాలు విజయవంతం కావటానికి అన్ని రకాలైన మద్దతు ఇస్తామని చెప్పారు. ఎన్‌టిఆర్ శతజయంతి కమిటీ సభ్యులు చంద్రబాబును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం కలిశారు. ఎన్‌టిఆర్ తరతరాలకు గుర్తుండేలా వెబ్‌సైట్, శకపురుషుడు అనే ప్రత్యేక సంచిక, శాసనసభలో ఎన్‌టిఆర్ ప్రసంగాలు, చారిత్రక ప్రసంగాలతో పుస్తకాలను తీసుకొస్తున్నామని కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ చంద్రబాబుకు వివరించారు. పుస్తకాలను విజయవాడలో, వెబ్‌సైట్, సంచికను హైదరాబాద్‌లో విడుదల చేస్తామని తెలిపారు. జనార్ధన్ సారథ్యంలో కమిటీ చేస్తున్న కృషిని చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, కాట్రగడ్డ ప్రసాద్, కె రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు నేరుగా పరీక్ష

ల్యాప్‌టాప్ సహాయంతో రాసేందుకు ఆరుగురు పదో తరగతి విద్యార్థులు సిద్ధం

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి
ఎవరి సహకారమూ లేకుండా అంధ విద్యార్థులు వారంతట వారే స్వయంగా ల్యాప్‌టాప్‌లో పదో తరగతి పరీక్ష రాయనున్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఇది జరగనుంది. ఇప్పటి వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్ష రాసే అంధ విద్యార్థి చెబితే తమ కంటే తక్కువ తరగతి విద్యార్థులు వారి తరుపున పరీక్ష రాసేవారు. ఆ విధానమే అంతటా అమలులో ఉంది. తొలిసారిగా ల్యాప్‌టాప్ ద్వారా ఎవరి సహకారమూ లేకుండా అంధ విద్యార్థులే నేరుగా పరీక్ష రాయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారికి అనుమతులిచ్చింది. అనంతపురం జిల్లాలోని ఆర్‌డిటి సంస్థలోని ఎన్‌క్లిజీవ్ పాఠశాలలోని ఆరుగురు విద్యార్థినులు ఈ రకంగా పరీక్ష రాయనున్నారు. ఈ పాఠశాలలో మొత్తం పది మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరిలో సౌమ్మ, నాగరత్న, శ్రీదాత్రి, పి.చైత్రిక, ద్విశ్రీ, పావని ల్యాప్‌టాప్‌లో ఎవరి సహకారమూ లేకుండా పరీక్ష రాయనున్నారు. వచ్చే నెల మూడో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో వీరు పరీక్ష రాయనున్నారు. వీరికి సాధారణ విద్యార్థుల కంటే గంటకు 20 నిమిషాలు అదనపు సమయం ఇవ్వనున్నారు. పరీక్షకు మూడు రోజుల ముందే ల్యాప్‌టాప్‌ను అధికారులకు అప్పగిస్తారు. వారు పరీక్షించి అందులో సాఫ్ట్‌వేర్ డేటా తప్ప, ఏమీలేకుండా చేస్తారు. పరీక్ష సమయంలో వారికి అవే ల్యాప్‌టాప్‌లను అందజేస్తారు. పరీక్ష పత్రాన్ని డిజిటల్‌లోనే ఇస్తారు. దాన్ని విన్న విద్యార్థినులు సమాధానాలను ల్యాప్‌టాప్‌లో రాస్తారు. వాటిని అక్కడే ప్రింటరుకు అనుసంధానించి సమాధాన పత్రాలను ప్రింట్ తీసి, ఒఎంఆర్ షీట్‌కు జతచేసి ఇతర పరీక్ష పత్రాలతో కలిపి అధికారులు వాల్యుయేషన్‌కు పంపనున్నారు.

ల్యాప్‌టాప్ సహాయంతో పరీక్ష రాయనున్న విద్యార్థినులు

ఆర్‌డిటి ఎన్‌క్లీజివ్ పాఠశాలలో ప్రత్యేక శిక్షణ
ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల పాఠశాలను నడుపుతోంది. ఇందులో అంధ విద్యార్థులూ ఉన్నారు. వీరికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శిక్షణనిస్తున్నారు. ఈ రకంగానే ఇప్పుడు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లో విద్యనభ్యసించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఎవరి సహకారం లేకుండానే చదవడం, రాయడం వంటివి చేస్తున్నారు. ఎనిమిదో తరగతి నుంచి ఈ విధానాన్ని అమలు చేస్తుండడంతో ఇప్పుడు ఈ ఆరుగురు విద్యార్థినులు పదో తరగతి పరీక్షకు హాజరుకానున్నారు. వీరికి ప్రత్యేకంగా శకుంతల అనే టీచరు శిక్షణ ఇస్తున్నారు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారి
రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా అంధ విద్యార్థులు ఎవరి సహకారమూ లేకుండా పరీక్ష రాసిన వారవుతారని దశరథ్ తెలిపారు. ఈ రకంగా విద్యార్థులను తయారు చేయడంలో తమ సంస్థతోపాటు, ఇక్కడి కోఆర్డినేటరు రాంకుమార్ సహకారం ఎంతో ఉంది. పరీక్షల్లో ఈ విద్యార్థులు ఇతర విద్యార్థులతో సమానంగా పోటీపడే విధంగా తయారు చేయాలన్నది మా సంస్థ లక్ష్యం. ఆ రకంగా ఈ పరీక్షలను ఈ ఆరుగురు విద్యార్థులు రాసేవిధంగా తీర్చిదిద్దాం. వీరు విజయం సాధిస్తే రాబోయే రోజుల్లో మరింతమంది ముందుకొస్తారని ఆశిస్తున్నాం.
-దశరథ్, ఎన్‌క్లీజివ్ డైరెక్టరు

అనర్హులకు సిసిఆర్‌సి కార్డులు

- కార్డులు లేక అర్హులకు అందని రుణాలు, పథకాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
క్రాప్ కల్టివేటర్స్ రైట్‌కార్డ్సు (సిసిఆర్‌సి) అనర్హులకు మంజూరవుతున్నాయి. ఫలితంగా అర్హులైన కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు అందక నష్టపోతున్నారు. 26 జిల్లాల పరిధిలో సుమారు 31లక్షల మంది కౌలు రైతులుంటారని రైతు సంఘాలు అంచనా వేస్తుండగా, 2022-23 సంవత్సరానికి ప్రభుత్వం ఆరు లక్షల కార్డులే ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. 2022 జూన్ 1 నుంచి 2023 మార్చి 13 వరకు 5,30,991 మందికి సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అనేకమంది భూ యజమానుల బంధువులు, అనుయాయుల పేర్లతో సిసిఆర్‌సి కార్డులు తీసుకోవడంతో అనేక ప్రాంతాల్లో అర్హులైన కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందని వైనం వెలుగులోకి వచ్చింది. కౌలు రైతులు ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకంద్వారా లబ్ధిపొందాలన్నా, సిసిఆర్‌సి కార్డు తప్పనిసరి. ఈ నేపథ్యంలో అనేకమంది కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు, ప్రభుత్వం నుంచి రైతు భరోసా, పురుగు మందులు, ఎరువుల సబ్సిడీతోపాటు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీలాంటి పలు రాయితీలను పొందలేని పరిస్థితి నెలకొంది. నిజమైన కౌలుదారులకు ప్రభుత్వ రాయితీలు అందడం లేదు. కౌలు రైతులకు అండగా ఎపి కౌలు రైతుసంఘం పోరాటం చేయడంతో అనర్హుల వివరాలు వెలుగులోకి వచ్చాయి. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో అనేకమంది అనర్హులకు రైతుభరోసా ప్రయోజనాలను అందజేసి, పంట సాగుదారుల హక్కుల కార్డులు (సిసిఆర్‌సి)లను, నిధులను స్వాహాచేసిన సంఘటనలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించారు. ఆరోపణల నేపథ్యంలో ఇటీవల విచారణ కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో కూడిన సంయుక్త కమిటీని నియమించారు. కమిటీ గుర్తించి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించారు. ఎటువంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేకుండా అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు. గంగలగుంట గ్రామంలో ఓ గ్రామ రెవెన్యూ అధికారి జీతంనుంచి ఓ ఇంక్రిమెంట్‌లో కోత విధిస్తూ కలెక్టర్ ఆదేశించారు. ఇదే గ్రామ విఆర్‌ఓ నిబంధనలు ఉల్లంఘించినట్లు కమిటీ గుర్తించింది. రాచమల్లపాడులో వంద సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేయగా, ఇందులో 40 బోగస్ ఉన్నట్లు, వెల్దుర్తి మండలంలో 330 కార్డులు పంపిణీ చేస్తే, ఇందులో 280 మంది కౌలు రైతులు కాదని ఎపి కౌలు రైతు సంఘం విమర్శించింది. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గుడ్లవల్లేరులో 280కార్డులు పంపిణీ చేయగా, ఇందులో 212 కార్డులు బోగస్ అని ప్రాథమికంగా అధికారులు గుర్తించారు.

గ్రామసభలు పెట్టి సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేయాలి
కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు
సిసిఆర్‌సి కార్డులు అనేక ప్రాంతాల్లో అర్హుల స్థానంలో అనర్హుల చేతుల్లోకి వెళ్తున్నాయని, గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి అర్హులైన కౌలు దారులకు కార్డులు పంపిణీ చేయాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిసిఆర్‌సి కార్డుకు భూయజమానితో కౌలుదారునికి ఒప్పందం తప్పనిసరి అనే నిబంధనను సడలించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గరికపాటి బ్రహ్మయ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్‌ఎ) రాష్ట్ర అధ్యక్షునిగా గరికపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తలారి సీతారామ్ ఎన్నికయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని రెవెన్యూ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.జయరాజు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 10 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు కూడా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొల్లా వెంకటరావు, జిటి రామాంజనేయులు, కోశాధికారి చెన్నుపల్లి సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అరేపల్లి సాంబశివరావు, ఎపిజెఎసి అమరావతి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ దొప్పలూడి హాజరయ్యారు.

ఆదాయంలో వాల్తేరు టాప్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో
దేశంలోని రైల్వే డివిజన్లలో ఆదాయార్జనలో ముందువరుసలో ఉండే వాల్తేరు రైల్వే ఈ ఏడాదీ అదే స్థానాన్ని నిలబెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం వాల్తేరు డివిజన్‌ను ఎత్తేసి ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి గొడ్డలిపెట్టులా నిర్ణయం తీసుకున్నా సరే అధికారులు, ఉద్యోగుల కృషిలో డివిజన్‌ను అగ్రస్థానంలో నిలబెట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మరికొద్దిరోజుల్లో ముగుస్తుందనగా సరుకు రవాణా ఆదాయ సంపాదనలో రూ.తొమ్మిది వేల కోట్ల సమీపానికి చేరుకుని రికార్డు సాధించింది. వాస్తవానికి ఈ నెల 23కి రూ.8935.55 కోట్లు లక్ష్యంగా ఉన్నా రూ.8977.60 కోట్లు ఆర్జించింది. లక్ష్యానికి మించి వాల్తేరు సాధించిన ప్రగతికి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రోత్సాహం, వాల్తేరు డివిజన్ ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషి తోడ్పడిందని వాల్తేరు రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి వెల్లడించారు.

బహుముఖ కార్యక్రమాలకు నిలయాలు

- పల్నాడు విజ్ఞాన కేంద్రం శంకుస్థాపనలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి- నరసరావుపేట (పల్నాడు జిల్లా)
ప్రజా సమస్యలపై పోరాటాలు, వివిధ అంశాలపై ప్రజల్లో అవగాహన చైతన్యం పెంపుదల, శాస్త్రీయ విజ్ఞానం వ్యాప్తి, నైపుణ్య శిక్షణ తదితర బహుముఖ కార్యక్రమాలకు నిలయాలుగా విజ్ఞాన కేంద్రాలు నిలుస్తాయని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు.
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో పల్నాడు విజ్ఞాన కేంద్రం భవనానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పటుచోట్ల ఇప్పటికే ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాలు రాజకీయాలకతీతంగా ప్రజాసేవతోపాటు బహుముఖ కార్యక్రమాలు, ప్రగతిశీల భావాల వ్యాప్తికి కృషి చేస్తున్నాయన్నారు. వెనకబడిన పల్నాడు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న కేంద్రం ఈ ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని ఆకాంక్షించారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ కరోనా కాలంలో ఐసోలేషన్ కేంద్రాలుగా విజ్ఞాన కేంద్రాలు చేసిన కృషిని గుర్తు చేశారు. నిరుద్యోగులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగానూ పల్నాడు విజ్ఞాన కేంద్రం పని చేయాలని సూచించారు. బాలోత్సవాల వ్యవస్థాపకులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు మాట్లాడుతూ బాలోత్సవాల నిర్వహణ బాధ్యతను విజ్ఞాన కేంద్రం చేపట్టాలని, అందుకు తమ సహకారాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల సమన్వయ కమిటీ కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే అభ్యుదయ ఆలోచనల వ్యాప్తికి, అందుకు అవసరమైన కార్యాచరణకు విజ్ఞాన కేంద్రం వేదిక కావాలని సూచించారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ నూతన సాంకేతికతను రైతుల చెంతకు చేర్చడం, నాణ్యమైన విత్తనాల తయారీ, ఎరువుల వినియోగం తదితర అంశాల్లో రైతులకు సహకారంగా విజ్ఞాన కేంద్రం కృషి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రం కోశాధికారి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుంటూరు విజయ్‌కుమార్, యుటిఎఫ్ పల్నాడు జిల్లా సహాధ్యక్షులు ఎ.బాగేశ్వరిదేవి, విజ్ఞాన కేంద్రం కార్యకలాపాల కన్వీనర్ మస్తాన్ వలి, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

స్వీయ నియంత్రణతో హెచ్3ఎన్2, కోవిడ్‌ను ఎదుర్కోవొచ్చు

- అవగాహన సదస్సులో ప్రముఖ వైద్యులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)
స్వీయ నియంత్రణతో హెచ్3ఎన్2, కోవిడ్‌ను ఎదుర్కోవొచ్చని ఆంధ్ర మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ పిజె శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డాక్టర్ కె ఫణీంద్ర తెలిపారు. విశాఖ డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం (ఎవికె)లో ఆదివారం హెచ్3ఎన్2, కోవిడ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవికె ఆరోగ్య విభాగం హెడ్ టి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వైద్యులు శ్రీనివాస్, ఫణీంద్ర మాట్లాడారు. ప్రస్తుతం ప్రతి కుటుంబంలోనూ ఎవరో ఒకరు దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారని, దీనిపై ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారీ సీజనల్ జ్వరాలు ఉధృతమవుతున్నాయని, కాకపోతే ఈ ఏడాది కొంచెం ఆలస్యంగా వాటి ప్రభావం చూపిస్తున్నాయని అన్నారు. ఈ ఏడాది స్వైన్ ఫ్లూతో హెచ్3ఎన్2 వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని ఐసిఎంఆర్ విశ్లేషించిందన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ ఉందని, కోవిడ్‌లోని ఎక్స్ వేరియంట్ ద్వారా హెచ్3ఎన్2 వైరస్ ఉధృతమవుతుందని తెలిపారు. ఈ వైరస్ సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉంటాయన్నారు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిలో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ ఉంటుందని తెలిపారు. నివారణకు సాధారణంగా వాడే మందులు సరిపోతాయని, దీనివల్ల ప్రమాదం లేనప్పటికీ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పరీక్షలు ఎలా నిర్వహించుకోవాలో సూచించారు. .

ప్రజా వైద్యులు వైఎల్ నర్సింగరావుకు సన్మానం
సదస్సు అనంతరం ఆంధ్ర మెడికల్ కాలేజీ గైనకాలజీ విభాగాధిపతి, ప్రజా వైద్యులు వైఎల్ నర్సింగరావు దంపతులను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎపి మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కె సత్య వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కాలేజీకి నర్సింగరావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఉద్యోగ కాలంలో రోగుల సౌకర్యాల కోసం అధికారులతో పోరాడారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ నర్సింగరావుతో ఏళ్ల కొద్దీ ఉన్న తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ కె రాంబాబు, అల్లూరి విజ్ఞాన కేంద్రం కోశాధికారి పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్, వేదికపై వైద్యులు ఫణీంద్ర, వైఎల్ నర్సింగరావు తదితరులు

29న హైదరాబాద్‌లో టిడిపి ఆవిర్భావ సభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ సభ ఈ నెల 29న హైదరాబాద్‌లో జరగనుంది. ఆ రోజే పార్టీ ప్రతినిధులతో సభ జరగనుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే సభకు రెండు తెలుగు రాష్ట్రాల టిడిపి నేతలు హాజరుకున్నారు. పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి స్థాయి నుంచి రాష్ట్ర కమిటీ నాయకుల వరకు ఈ కార్యక్రమానికి వెళ్లనున్నారు.
ఈ నెల 28న హైదర్‌బాద్‌లోని పార్టీ కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సమావేశం జరగనుంది. ఏప్రిల్ మొదటి వారంలో విశాఖ, నెల్లూరు, కడప జిల్లాల్లో పార్టీ జోన్-1, జోన్-4,జోన్-5 సమావేశాలు నిర్వహించనుంది. ఈ సమావేశాల అనంతరం అధినేతతోపాటు రాష్ట్రనాయకత్వం అంతా జనంలోకి వెళ్లేలా ప్రణాళికలు రూపొందించింది.

గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసవుతున్న యువత : ఎమ్మెల్యే డోలా
రాష్ట్ర యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసలయ్యారని టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. విచ్చలవిడిగా జరిగే గంజాయి, మాదకద్రవ్యాల అమ్మకాలపై సిఎం ఏం సమాధానం చెబుతారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు.

ఆసరా కాదు టోకరా
వైఎస్ఆర్ ఆసరా పథకం గురించి సిఎం జగన్ చెప్పిందంతా పచ్చిబూటకమని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1.14 కోట్ల మంది డ్వాక్రా మహిళలుంటే జగన్ 79లక్షల మందికే అరకొర రుణమాఫీ చేశారని విమర్శించారు. 2019 మార్చి నాటికి ఉన్న రుణాన్ని మాఫీ చేస్తానని చెప్పి అమలు చేయడం లేదన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని రాబోయే 15 ఏళ్లల్లో మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయంతో అప్పులు తీసుకొచ్చారని అన్నారు.

దీక్షలో కూర్చున్న ఉక్కు కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)
వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 773వ రోజుకు చేరుకున్నాయి. శిబిరాన్ని ఉద్దేశించి నాయకులు శ్రీనివాసరాజు, బి అప్పారావు మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని తెలిపారు. ప్రయివేటు వ్యక్తులకు ప్లాంట్‌ను కట్టబెట్టేందుకు మోడీ సర్కారు కుట్రలు పన్నుతోందని, వాటిని పోరాటాలతో తిప్పికొడతామని అన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- పోలవరంపై నేడు, రేపు కలెక్టరేట్‌ల ఎదుట సామూహిక దీక్షలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
నరేంద్రమోడీ ప్రభుత్వం సిబిఐ, ఇడి, ఐటిలతోపాటు ఇప్పుడు కొత్తగా పార్లమెంట్‌లో అనర్హతవేటు వంటి చర్యలతో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఆదివారం విజయవాడ దాసరి భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఏమాత్రం గౌరవించడం లేదన్నారు. హిండెన్‌బర్గ్ రెండో నివేదికను విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్నా ఇప్పటిదాకా అదానిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అదాని మీద జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఎందుకు వేయడం లేదో దేశప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా అదాని అక్రమాలపై విమర్శలు వెల్లువెత్తుతుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అదానీకి కారుచౌకగా భూములను కట్టబెట్టేందుకు క్యాబినెట్‌లో తీర్మానం చేయడం సిగ్గుచేటన్నారు. వెడ్డింగ్ కార్డు ఇచ్చే నెపంతో అదాని, జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో ఏయే అంశాలు చర్చించారో రాష్ట్ర ప్రజల ముందు వుంచాలని డిమాండ్ చేశారు. అదాని అవినీతిపై దేశవ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14నుండి మే 15 వరకూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచారాందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ప్రయోజనాలకు కాపాడాలని, డ్యామ్ పూర్తిస్థాయి ఎత్తు 45.7 మీటర్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27, 28 తేదీల్లో అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట సామూహిక నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కెవివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి రూ.10 కోట్లు ఆఫర్

- రాజోలు ఎమ్మెల్యే రాపాక సంచలన వ్యాఖ్యలు

ప్రజాశక్తి - అమలాపురం(కోనసీమ)/ పాలకోడేరు (పశ్చిమగోదావరి)
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు టిడిపి తనకు రూ.10 కోట్లు ఆఫర్ చేసిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని అంతర్వేదిలో ఆదివారం జరిగిన వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థికి ఓటేస్తే తనకు రూ.10 కోట్లు ఇస్తామని తన మిత్రుడు కెఎస్ఎన్.రాజు, టిడిపి నేతలు బేరసారాలు ఆడారన్నారు. టిడిపికి ఓటేస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పుడు ఓటు వేసి ఉంటే తనకు రూ.10 కోట్లు వచ్చి ఉండేవన్నారు. ఒకసారి పరువుపోతే సమాజంలో తలెత్తుకోలేమని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని నమ్మాను కాబట్టే టిడిపి ఆఫర్‌ను తిరస్కరించానని తెలిపారు. భవిష్యత్తులోనూ జగన్ వెంట నడుస్తానని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో జనసేన తరపున ఎమ్మెల్యే గెలిచిన రాపాక వైసిపికి దగ్గరగా ఉండటంతో జనసేన బహిష్కరించింది.

ఆ ఆరోపణలు అవాస్తవం
ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో రూ.పది కోట్లు ఆఫర్ చేశారంటూ రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ తనపై చేసిన ఆరోపణలను ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు తీవ్రంగా ఖండించారు. తానెప్పుడూ ఎమ్మెల్యే రాపాకను ఓటు అడగలేదని, ఆయన చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని తెలిపారు. కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా శృంగవృక్షంలో ఆదివారం అమ్మవారి జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే రామరాజును రాపాక వరప్రసాద్ వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు పైవిధంగా స్పందించారు. రాపాక వరప్రసాద్ ముందుగా ఆయన ఏ పార్టీతో గెలిచారో.. ప్రస్తుతం ఏ పార్టీలో ఉంటున్నారో గుర్తుచేసుకోవాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష నాయకులు ఎదురుపడిన సందర్భంలో ఎలా ఉన్నారంటూ పలకరించుకోవడం సహజమని తెలిపారు.

ఆందోళన నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

అచ్చెన్న మృతిపై న్యాయ విచారణ జరిపించాలని ఆందోళన

ప్రజాశక్తి - కడప అర్బన్
కడపలోని జిల్లా పశు సంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ సి.అచ్చెన్న అనుమాన్పాద మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అఖిల పక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట వారు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన దళిత, బడుగు, బలహీన వర్గాలపై హింసను ప్రేరేపిస్తోందన్నారు. ఇటీవల కాలంలో దళిత డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ వేధింపులకు తాళలేక గుండెపోటుతో మరణించిన ఘటన మరవకముందే పశు సంవర్ధక శాఖలో పనిచేస్తోన్న డాక్టర్ అచ్చెన్న అనుమానాస్పదస్థితిలో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 12న అదృశ్యమైన అచ్చెన్న 24న అన్నమయ్య జిల్లాలో శవమై కనిపించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇది ముమ్మాటికీ హత్యే అని విమర్శించారు. పశుసంవర్ధక శాఖలో ఎడిలు శ్రీధర్ లింగారెడ్డి, సుధీర్‌నాథ్ బెనర్జీ, సుభాష్ చంద్రబోస్ శాఖాపరంగా అచ్చెన్నకు సహకరించకపోగా, ఆయనను మానసికంగా హింసించారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే ఓ దళిత అధికారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామ మోహన్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బిసి మహాసభ నాయకులు అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి నాయకులు గురప్ప, ఆప్ నాయకులు శ్రీనివాసులు, లోక్‌సత్తా నాయకులు కష్ణ, జనసేన నాయకులు గౌస్ బాషా, హేతువాద సంఘం నాయకులు సి.ఆర్.వి.ప్రసాద్‌రావు, ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఎఐటియుసి నాయకులు నాగ సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం, డిహెచ్‌పిఎస్ మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మంత్రివర్గ విస్తరణ!

- ఇద్దరు లేక ముగ్గురు మంత్రులకు ఉద్వాసన
- నేడు గవర్నర్‌తో సిఎం భేటీ
- పలు పరిణామాలపై వివరణ!

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్య సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో జరగనున్న భేటీలో కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశముంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఎదురుదెబ్బతగలడం, మూడు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి గెలుపొందడాన్ని వైసిపి అధిష్టానం జీర్ణించుకోలేకపోతోంది. ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పోల్ మేనేజ్‌మెంట్ చేయలేకపోవడాన్ని కారణంగా చూపుతూ ఇద్దరు లేక ముగ్గురు మంత్రులను క్యాబినెట్ నుంచి తొలగించి, వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని సిఎం భావిస్తున్నట్లు సమాచారం. నూతన మంత్రులుగా తీసుకోబోతున్న వారి పేర్లను గవర్నర్‌కు ముందస్తుగా సమాచారం ఇవ్వనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో గవర్నర్‌తో సిఎం భేటీ కీలకంగా మారింది. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు చర్చకు రావచ్చని సమాచారం. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేయడం, గవర్నర్‌ను నిబంధనల ప్రకారం నేరుగా సభలోని స్పీకర్ చైర్ వద్దకు తీసుకు రావడం ఆనవాయితీ కాగా, ఇందుకు భిన్నంగా అధికార పక్షం స్పీకర్ ఛాంబర్‌కు తీసుకెళ్లారని సభలో టిడిపి ప్రశ్నించింది. ఈ విషయంపై స్పీకర్ వివరణ ఇస్తూ రాజ్‌భవన్ సూచించిన విధంగానే గవర్నర్‌ను సభలోకి తీసుకొచ్చారని, రాజ్‌భవన్ వద్ద నుంచి తమకు అందిన గవర్నర్ పర్యటన షెడ్యూల్ ప్రకారమేనని సభలో చదివి వినిపించారు. నిబంధనలు మారినా షెడ్యూల్ మారినా బిఎసిలో, లేదా విపక్ష సభ్యులకు ముందుగా ఎందుకు చెప్పలేదంటూ టిడిపి సభ్యులు స్పీకర్‌ను ప్రశ్నించారు. ఈ అంశంపై సభలో జరిగిన రచ్చ గురించి గవర్నర్‌కు సిఎం వివరణ ఇచ్చే అవకాశమున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసిపి ఎమ్మెల్యేలు నలుగురు టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధకు క్రాస్ ఓటింగ్ వేయడంతో ఆమె సునాయాసంగా గెలుపొందారు. వైసిపి అధిష్టానం ఆ నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని గవర్నర్ దృష్టికి సిఎం తీసుకెళ్లే అవకాశాలున్నాయి. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆ నలుగురిపై అనర్హత వేటు వేయాలనే ఆలోచనలో వైసిపి అధిష్టానం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆ పార్టీ నాయకత్వం న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ అంశాన్ని కూడా గవర్నర్ నోటీసులో పెట్టవచ్చని తెలిసింది. ఇటీవల విశాఖలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వం మధ్య కుదిరిన ఎంఓయులు, ఆయా పరిశ్రమలు వేగవంతంగా గ్రౌండింగ్ అయ్యేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి సిఎం గవర్నర్‌కు వివరించవచ్చని సమాచారం.

త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా

- వైసిపి నేతల అక్రమ దందాలకు అడ్డుగా ఉన్నాననే సస్పెండ్ చేశారు : ఉండవల్లి శ్రీదేవి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం వైఎస్ జగన్ దెబ్బకు మైండ్ బ్లాక్ అయిందని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని తాటికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలతో వైసిపి ఆమెను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. అధికార వైసిపి నేతల అక్రమ దందాలకు అడ్డుగా ఉన్నాననే కారణంతోనే తనను వైసిపి నుంచి తొలగించారని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఈ విషయంలో కాణిపాకంలోనైనా లేదా అమరావతి మట్టిపైనైనా ప్రమాణం చేయడానికి సిద్ధమా..? అని వైసిపి నేతలకు సవాల్ విసిరారు. ప్రస్తుతం తనకు ఏ పార్టీతో సంబంధం లేదని, తాను ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని స్పష్టంచేశారు. ఇకనుంచి అమరావతి రైతుల పక్షాన ప్రత్యక్షంగా ఉద్యమిస్తానని తెలిపారు. గత మూడు రోజులుగా వైసిపి నాయకులు, గూండాలు తనను వేధిస్తున్నారని, అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చన్నలు ఎలా మృతి చెందారో అందరికీ తెలుసని, ఆ విధంగా తనకు జరగకూడదనే మూడు రోజులుగా హైదరాబాద్‌లో ఉన్నానని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు నుంచే వైసిపి నాయకులు తనపై కుట్రలకు స్కెచ్ వేశారని, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దాన్ని అమలు చేశారన్నారు. సీక్రెట్ ఓటింగ్ విధానంలో నేను ఎవరికి ఓటు వేశా అనేది ఎలా తెలుస్తుంది..? తాను ఓటు వేస్తున్నప్పుడు వారెమైనా సీక్రెట్‌గా టేబుల్ కింద కూర్చొన్నారా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో తనకు రక్షణ లేదని, వైసిపి నేత సజ్జల రామకృష్ణా రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. అందుకే రాష్ట్రాన్ని వదిలేసి తిరుగుతున్నానని చెప్పారు.

శ్రీదేవి ఓటు అమ్ముకున్నారు : ఎంపి సురేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలి ఎన్నికల సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీకి ఓటు అమ్ముకున్నారని వైసిపి ఎంపి నందిగం సురేష్ అన్నారు. పార్టీ టికెట్‌పై గెలిచి స్వార్థం కోసం టిడిపికి ఓటు వేశాక, పార్టీ గురించి మాట్లాడే అర్హత శ్రీదేవికి లేదని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు శ్రీదేవి బేరసారాలు చేశారని, ఇప్పుడు టిడిపి రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడుతున్నారని అన్నారు. దళితులకు ద్రోహం చేసిన చంద్రబాబునాయుడి చేతిలో భంగపాటు తప్పదని, వైఎస్సార్ కాంగ్రెస్ రౌడీలంటూ మాట్లాడటం తగదని అన్నారు. శ్రీదేవికి ప్రాణహాని వుంటే అది తెలుగుదేశం నుంచేనని అన్నారు. ఓటింగ్‌కు 10 నిమిషాల ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో మాట్లాడి తెలుగుదేశం అభ్యర్థికి ఓటేయడంలో నైతికత ఎక్కడ వుందని ప్రశ్నించారు.

ఉత్సాహంగా జి 20 మారథాన్

మారథాన్‌లో పాల్గొన్న విశాఖ వాసులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ వేదికగా ఈ నెల 28 నుంచే జరిగే జి - 20 సదస్సుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం ఉదయం ఆర్‌కె బీచ్ నుంచి 3కె, 5కె, 10కె మారథాన్ పరుగు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, ఆదిమూలపు సురేష్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ జెండా ఊపి ఈ మారథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ జి 20 సదస్సుకు దేశ విదేశాల నుంచి 200 మందికిపైగా ప్రతినిధులు రానున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే విశాఖ నగరంలో సుందరీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. ఈ సదస్సుతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖ నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఈ మారథాన్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.

మంత్రి సురేష్‌కు తప్పిన ప్రమాదం

విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ఆర్‌కె బీచ్‌లో పారా మోటరింగ్ రైడ్‌కు వెళ్లేందుకు ఆయన సిద్ధమవ్వగా ఇసుక తిన్నెల్లో ఒరిగిపోయారు. ఈ ఘటనతో అక్కడే ఉన్న ఇతర మంత్రులూ షాక్ అయ్యారు. విండ్ డైరెక్షన్ సహకరించకపోవడంతో రైడ్ వాహనం కుదుపులకు గురైంది. మంత్రి క్షేమంగా ఉండటంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

నేడు కారుమంచికి సిఎం రాక

ప్రజాశక్తి-టంగుటూరు

సిఎం వైఎస్ జగన్ సోమవారం టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి రానున్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, నాయకుల వరికూటి అశోక్ బాబు తల్లి కోటమ్మ శనివారం మృతి చెందిన విషయం విదితమే. ఆమె పార్థివదేహాన్ని వారి స్వగ్రామమైన టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి తరలించారు. సిఎం జగన్ సోమవారం ఉదయం పది గంటలకు గ్రామానికి విచ్చేసి కోటమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తారు.

గన్నవరం నుంచి షిర్డీకి విమాన సర్వీసులు

ప్రజాశక్తి - గన్నవరం (కష్ణాజిల్లా)

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం) నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం షిర్డీకి ఇండిగో విమాన సంస్థ ఆదివారం నుండి సర్వీస్‌లను ప్రారంభించింది. మధ్యాహ్నం 12.25 గంటలకు సుమారు 70 మంది ప్రయాణికులతో విమానం షిర్డీకి బయలుదేరి వెళ్లింది. తొలుత విమాన ప్రయాణికులకు విమానాశ్రయ, విమాన యాన సంస్థ అధికారులు బోర్డింగ్ పాస్‌లను అందజేశారు. షిర్డీ నుండి 66 మంది ప్రయా ణికులతో విమానం సాయంత్రం 4.35 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంది. వారానికి ఏడు రోజులు నడిచే షిర్డీ విమాన సర్వీస్ ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఇండిగో విమాన సంస్థ ప్రతినిధులు కోరారు.

16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల పాపవినాశం పరిధిలో 16 ఎర్రచందనం దుంగలను ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి ఆదేశాల మేరకు డిఎస్‌పి మురళీధర్ అధ్వర్యంలో ఆర్‌ఐ కె.సురేష్ కుమార్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఐ వినోద్ కుమార్ తన సిబ్బందితో తిరుమల రేంజ్ పాపవినాశం నుంచి కూంబింగ్ చేపట్టారు. తుంబురు తీర్థం నిషేధిత అటవీ ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళ్తూ కనిపించారు. పోలీసులు రావడాన్ని గమనించిన స్మగ్లర్లు దుంగలను వదిలేసి పారిపోయారు. పారిపోయిన వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. స్మగ్లర్లు వదిలేసిన దుంగలను స్వాధీనం చేసుకున్నారు. సిఐ బాలకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న లోకేష్ స్వాగతం పలుకుతున్న మహిళలు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

యువగళం పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి-ఓబులదేవర చెరువు

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, 2024లో తాము అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన యువగళం పాదయాత్ర 51వ రోజు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవర చెరువు మండలంలోని సున్నంపల్లి క్రాస్ విడిది కేంద్రం నుంచి ఆదివారం ప్రారంభమైంది. రామయ్యపేట, గౌనిపల్లి, అల్లపల్లి, పగడాలపల్లి మీదుగా పర్యటించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాక్రమాలను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు బిసిలకు పెద్దపీట వేశారని అన్నారు. జగన్ ప్రభుత్వం మాత్రం వారికి ఎలాంటి లబ్ధీ చేకూర్చలేదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే చట్ట సభల్లో యువతీ యువకులకు 40 శాతం అవకాశం కల్పిస్తామని, విద్యార్థులకు, యువతకు అండగా ఉంటామని అన్నారు. ప్రతి ఏటా డిసెంబర్‌లో జాబ్ కేలండర్ విడుదల చేసే బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆదాయం పెంచేలా చూడాలన్నారు. ప్రయివేటు సంస్థలను తీసుకురావాలని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ప్రయివేటు సంస్థలు రాకపోగా.. ఉన్న సంస్థలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని తెలిపారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టారని, వాటికి వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

ఆర్‌పిఒఎ రాష్ట్ర అధ్యక్షులుగా మాలకొండయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రిటైర్డ్ పోలీసు అధికారుల అసోసియేషన్ (ఆర్‌పిఒఎ) రాష్ట్ర అధ్యక్షులుగా ఎం.మాలకొండయ్య, ప్రధాన కార్యదర్శిగా కాళహస్తి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ మేరకు గుంటూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశానికి ప్రస్తుత అధ్యక్షులు సిఆర్ నాయుడు అధ్యక్షత వహించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎ రవిచంద్ర (గుంటూరు), జి సూర్య ప్రకాషరావు (వైజాగ్), ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులుగా ఎం రంగా ప్రసాదరావు (గుంటూరు), సంయుక్త కార్యదర్శులుగా జి.నారాయణ స్వామి (తిరుపతి), సిహెచ్ చక్రపాణి (గుంటూరు), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం రవీంద్రనాథ్ ఠాగూర్ (విజయవాడ), కోశాధికారిగా కెవి నారాయణ (గుంటూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎఆర్‌కె రాజు, బివి సుబ్బారెడ్డి, కె రాజశేఖ మణి (గుంటూరు), కె రామకృష్ణారావు, పి వెంకటరావు, బిడివి సాగర్ (విశాఖపట్నం), డివిఎస్ భగవాన్ రాజు (పశ్చిమ గోదావరి), వై శ్రీనివాసరావు, డివి నాగేశ్వరావు (కృష్ణా), యల్ ప్రభాకర్ (నెల్లూరు), నంజుడప్ప, యన్‌పి దేవదానం (తిరుపతి), ఎస్‌ఎ రజాక్ (అనంతపురం), సిహెచ్ పాపారావు (కర్నూలు)ను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. పోలీసు అధికారులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీరామచంద్రుడు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం స్వామివారు పంచాయుధాలు ధరించి సూర్యప్రభ వాహనంపై సందర్శకులకు దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 9:30 గంటల వరకు వాహన సేవ జరిగింది. అనంతరం శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ మోహన్, సూపరిండెంట్ రమేష్ యాత్రికులు పాల్గొన్నారు.

ANGEL ONE LIMITED

Regd. Off: 601, 6th Floor, Ackruti Star, Central Road, MIDC, Andheri East, Mumbai - 400093
SEBI Registration No (Stock Broker): INZ000161534

PUBLIC NOTICE

Trade Name	AP Name	BSE Reg No.	NSE Reg No. CM	NSE Reg No. FO	NSE Reg No. CD	MCX Reg No.	Regd Address of AP
NIMMALA NAGA JYOTHI	NIMMALA NAGA JYOTHI	0	AP0397472761	AP0397472761	0	0	26-44-50 1/2 LINE NEAR RAMULA VARI TEMPLE VENKAT RAMANA COLONY GUNTUR GUNTUR -522006 Andhra Pradesh
KATAKAM NAVYA RANI	KATAKAM NAVYA RANI	0	AP0397294031	AP0397294031	0	0	1-09-15/2 S V N COLONY MAIN ROAD PATTABHIPURAM PATTABHIPURAM GUNTUR GUNTUR -522006 Andhra Pradesh
MELAM SRAVANA SANDHYA	MELAM SRAVANA SANDHYA	0	AP0397326201	AP0397326201	0	0	12-80 CHRISTIAN PETA TADEPALLE GUNTUR GUNTUR GUNTUR-522501 Andhra Pradesh
CH V D V PRASAD	CH V D V PRASAD	0	AP0397349121	AP0397349121	0	0	H NO 1-124/2 RAMALAYAM BAZAR CHAGANTIPATI VARI STREET VIJAYAWADA (RURAL), RAMAVARAPPADU KRISHNA-521108 Andhra Pradesh
ANUSHA YALAMANCHILI	ANUSHA YALAMANCHILI	AP01061 201122639	AP0397309121	AP0397309121	AP0397 309121	MCX/AP/ 144996	17-58, CHITTURI RAMASWAMY STREET, KANKIPADU, CHITTURI RAMASWAMY STREET, KRISHNA, -521151 Andhra Pradesh
KOLAVENNU SRIKANTH	KOLAVENNU SRIKANTH	0	AP0397280371	AP0397280371	AP0397 280371	MCX/AP/ 139114	F-187 VAMBAYA COLONY VIJAYAWADA VIJAYAWADA URBAN AZITNAGAR KRISHNA VAMBAYA COLONY VIJAYAWADA-520015 Andhra Pradesh

This is to inform/confirm that we have discontinued our Business Relations with the above mentioned Authorized Persons. Clients and General Public are warned against Dealing in with them in his/their capacity as our Authorized Persons and we hereby confirm that we will not be liable in any manner for any consequence of such dealings/ deals.

Clients are requested to contact our centralized desk 022-3355 1111/4218/5454 or email us to support@angelbroking.com.

Date : 27.03.2023
Place : Andhra Pradesh

For ANGEL ONE LTD
Sd/-
Authorised Signatory

భారత జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ

[illegible]

బహిరంగ ప్రకటన

[illegible] 01 ఏప్రిల్ 2023 (00.00 గంటలు) నుండి 31 మార్చి 2024 [illegible]

పొట్టిపాడు ఫీజు ప్లాజా :

గెజిట్ నోటిఫికేషన్ నం S.O. 3939 (E) [illegible] 3475, పార్టు II, సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii), తేది 02 నవంబర్ 2020 [illegible] (ప్రదేశ్ : 1072.230, పొట్టిపాడు గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) [illegible] కి.మీ 1061.594 నుండి కి.మీ 1100.694 (39.1 కి.మీ పొడవు) [illegible]

వాహన శ్రేణి	వాహనము ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారీ పాస్‌రుసుం (రూ)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటారు వాహనము	65	95	2095	30
తేలికపాటి వ్యాపార వాహనము, తేలికపాటి సరుకుల వాహనము లేదా చిన్న బస్సు	100	150	3380	50
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	210	320	7085	105
మూడు - యాక్సిల్ వ్యాపార వాహనములు	230	350	7725	115
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EMC) లేదా బహుళ యాక్సిల్ వాహనము (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	335	500	11105	165
భారీ పరిమాణపు వాహనాలు (ఏడు లేదా అంతకు మించి యాక్సిల్స్)	405	610	13520	205

కలపర్రు ఫీజు ప్లాజా :

గెజిట్ నోటిఫికేషన్ నం S.O. 3939 (E) [illegible] 3475, పార్టు -II, సెక్షన్-3 సబ్-సెక్షన్-(ii), తేది 02 నవంబర్ 2020 [illegible] (ప్రదేశ్ : 1052.763, కలపర్రు గ్రామం దగ్గర, పశ్చిమ గోదావరి జిల్లా) [illegible] కి.మీ 1023.280 నుండి కి.మీ 1050.880 వరకు (27.6 కి.మీ పొడవు) (రాయితీ ఫీజు రేట్లు 75%) మరియు కి.మీ 1050.880 నుండి కి.మీ 1061.594 వరకు [illegible] (13.1 కి.మీ పొడవు) [illegible] 100%) [illegible]

వాహన శ్రేణి	వాహనము ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారీ పాస్‌రుసుం (రూ)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటారు వాహనము	50	75	1695	25
తేలికపాటి వ్యాపార వాహనము, తేలికపాటి సరుకుల వాహనము లేదా చిన్న బస్సు	80	125	2740	40
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	170	260	5745	85
మూడు - యాక్సిల్ వ్యాపార వాహనములు	190	280	6265	95
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EMC) లేదా బహుళ యాక్సిల్ వాహనము (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	270	405	9010	135
భారీ పరిమాణపు వాహనాలు (ఏడు లేదా అంతకు మించి యాక్సిల్స్)	330	495	10965	165

[illegible] ఫీజు ప్లాజా :

గెజిట్ నోటిఫికేషన్ నం.S.O. 3510 (E) [illegible] నం. 3118, పార్టు -II, సెక్షన్-3 సబ్-సెక్షన్-(ii), తేది 09 అక్టోబర్ 2020 [illegible] (ప్రదేశ్ : 35.800, [illegible] గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) [illegible] కి.మీ 0.000 నుండి కి.మీ 71.200 వరకు [illegible] NH-221 (కొత్త NH-30) [illegible]

వాహన శ్రేణి	వాహనము ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారీ పాస్‌రుసుం (రూ)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటారు వాహనము	70	105	2330	35
తేలికపాటి వ్యాపార వాహనము, తేలికపాటి సరుకుల వాహనము లేదా చిన్న బస్సు	115	170	3795	55
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	240	360	7955	120
మూడు - యాక్సిల్ వ్యాపార వాహనములు	260	390	8680	130
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EMC) లేదా బహుళ యాక్సిల్ వాహనము (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	375	560	12475	185
భారీ పరిమాణపు వాహనాలు (ఏడు లేదా అంతకు మించి యాక్సిల్స్)	455	685	15190	230

దావులూరు ఫీజు ప్లాజా :

గెజిట్ నోటిఫికేషన్ నం.S.O. 1667 (E) [illegible] నం. 1482, పార్టు -II, సెక్షన్-3 సబ్-సెక్షన్-(ii), తేది 30 ఏప్రిల్ 2019 [illegible] (ప్రదేశ్ : 18.000, దావులూరు గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) [illegible] NH-9 (కొత్త NH-65) [illegible] కి.మీ 0.000 నుండి కి.మీ 64.611 [illegible]

వాహన శ్రేణి	వాహనము ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారీ పాస్‌రుసుం (రూ)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటారు వాహనము	125	190	4175	65
తేలికపాటి వ్యాపార వాహనము, తేలికపాటి సరుకుల వాహనము లేదా చిన్న బస్సు	200	305	6745	100
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	425	635	14135	210
మూడు - యాక్సిల్ వ్యాపార వాహనములు	465	695	15420	230
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EMC) లేదా బహుళ యాక్సిల్ వాహనము (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	665	1000	22170	335
భారీ పరిమాణపు వాహనాలు (ఏడు లేదా అంతకు మించి యాక్సిల్స్)	810	1215	26990	405

[illegible] ఫీజు ప్లాజా :

గెజిట్ నోటిఫికేషన్ నం S.O. 6 (E) [illegible] నం. 6 పార్టు -II సెక్షన్-3 సబ్-సెక్షన్-(ii), తేది 03 జనవరి 2022 [illegible] (ప్రదేశ్ : 66.700, [illegible] గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) [illegible] NH 216 (పాత NH 214A) [illegible] కి.మీ 32.900 నుండి కి.మీ 82.300 వరకు [illegible]

వాహన శ్రేణి	వాహనము ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారీ పాస్‌రుసుం (రూ)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటారు వాహనము	45	70	1545	25
తేలికపాటి వ్యాపార వాహనము, తేలికపాటి సరుకుల వాహనము లేదా చిన్న బస్సు	75	110	2495	35
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	155	235	5225	80
మూడు - యాక్సిల్ వ్యాపార వాహనములు	170	255	5700	85
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EMC) లేదా బహుళ యాక్సిల్ వాహనము (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	245	370	8195	125
భారీ పరిమాణపు వాహనాలు (ఏడు లేదా అంతకు మించి యాక్సిల్స్)	300	450	9980	150

2023-24 [illegible] రూ.330.00 [illegible]

[illegible]

ఫీజు ప్లాజా ప్రదేశం (ప్రదేశ్)	పొడవు (కి.మీ) [illegible]
కి.మీ 1072.230, పొట్టిపాడు గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా	39.100
కి.మీ 1052.763, కలపర్రు గ్రామం దగ్గర, పశ్చిమ గోదావరి జిల్లా	40.700
కి.మీ 35.800, [illegible] గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా	69.190
కి.మీ 18.100, దావులూరు గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా	64.061
కి.మీ 66.700, [illegible] గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా	48.149

[illegible]

[illegible]	[illegible]	[illegible]
[illegible]	రెండు	[illegible] 24 గంటలు
[illegible]	యాభై	[illegible]

[illegible]

[illegible] 2008 [illegible]

సం/- ప్రాజెక్టు డైరెక్టర్,
NHAI, PIU - [illegible]

"నాటకం ఒక విశిష్టమైన సాహిత్యరూపం కావడం చేత అది సాహిత్యంగా కూడా ఆస్వాదనీయ మైనది. ప్రతి మంచి నాటకమూ చదివేవారికి కావ్యానందం చేకూర్చుతుంది."
- కొడవటిగంటి కుటుంబరావు

ఆదివాసీ ప్రశ్న

మాకు అమ్మా నాన్నలు
బొడ్డుకోసి పేరు పెడతారు
చెంచయ్య చెంచమ్మ అని
ఆ లెక్కన వనదేవత పురుడు పోసినట్టు
మేము అడవి తరపు ప్రతినిధులం
మాది అడవిని పోలిన మనసు

పొద్దుకూపడే పచ్చదనం యొక్క కాంతిలో
పిచ్చెలాట ఆడేవాళ్ళు ఆడుకుంటుంటే
చెట్లను పొదిగిన అడవి కిరీటం మీద
కొందరు తుమ్మెదల్లా తిరుగుతుంటారు
మా ఆకలి గూర్చి అడవికి తెలుసు
చిగురు కొమ్మమీద గువ్వల్లా బతుకుతున్నాం
అవి తమ పొట్ట పట్టేంత తిని కూస్తుంటాయి
మేము చిన్న కమతాల్లో పొట్టపోసుకుంటాము
కానీ అడవి సజీవంగానే ఉంది
మా దగ్గర వాగులు వంకలు స్వచ్ఛంగానే ప్రవహిస్తున్నాయి
కిరణాలకు కాలుష్యం చుట్టుకోలేదు

ఇంకా,కొండల్ని మేసే మేఘాల్ని చూస్తూ
వర్షంలో తడుస్తూ శ్రమిస్తున్నాము
సాలీళ్ళ నేతపనితనమంతా నీరుగారుతున్నట్లుంది మా శ్రమ
రాళ్ళ మధ్య ముళ్ళ మధ్య మా నడక నడిచారా ఎపుడైనా
ఒట్టికాళ్ళలో ఎన్ని ముళ్ళున్నాయో
గూడెంలో అన్ని వేలిముద్రలున్నవి
పొయ్యి కిందికి రెండు కట్టెపుల్లలేరుకునే వాళ్ళం
చందనం కట్టెలతో మాకేం పని
కొన్ని రొట్టెలు, రొట్టెలనిచ్చే భూముంటే చాలు!

ఇంకా పొగచూరిన గుడిసెల్లో
బూడిద కళ్ళతో మా స్త్రీలు
పక్కా ఇంటి పట్టా కోసం వెతుకుతున్నారు
ఇలా ప్రతీది వెతుక్కునే ఆ కళ్ళేమి వ్యాఖ్యానిస్తాయో అదే నిజం
మా పూర్వీకులు మమ్మల్ని పట్టుకోమని ఒక కొమ్మ ఇస్తారు
అది అనాది దుఃఖ భరిత చెట్టు నుండి ఇంచుకున్నది
ఈ హక్కులు కోల్పోయిన బతుకెందుకని ఎవరినడగాలి
ఇప్పుడూ అన్నిటికంటే ఆకలి భయమే ఎక్కువ!

పగటిశ్రమ చీకట్లో కలిసిపోవడానికి
మా పాటలు మాకున్నాయ్
మా ఆటలు మాకున్నాయ్
మా మధ్య చలిమంట
డప్పుల ధ్వనుల్లో పెరుగుతున్న గుండెనిబ్బరం
వాయిద్య శబ్దం పుంజుకుంటుంది
ప్రతి ఆరోహణలో
ఒదులు జుత్తు ఊగుతుంది
పాదాలు నర్తనధూళితో నిండిపోతాయి
అడవి నేపథ్యాన్ని అదే నేపథ్యంలో పాడుతుంటాం

అంబులెన్స్ రాలేని దారిలో
ఇన్నాళ్ళకెవరో ...
అడవిని అమ్మేసేవారు
మమ్మల్ని గూడెం విడిచి పొమ్మంటున్నారు
ఒక ప్రశ్న ఉరిసే పైకప్పులా ఇబ్బంది పెడుతూ వుంది
మేము ఎక్కడికి వెళ్ళి ఎలా బతగ్గలం?
దీనిపై మాకు అర్జీ ఎవరు రాసిస్తారు?

– శాంతయోగి యోగానంద
91107 70545

ఒక గుండె వేల గొంతులు

రాజకీయాల్ని
రాబందులకు అప్పజెప్పాక
విలువలన్నీ వెర్రి తలలుగా మారి
చిత్ర విచిత్రాలు చరిత్రపై నిలుస్తున్నాయి
అధికారం ఇంటి చుట్టమై
ఆంబోతు రంకెలు వినిపిస్తున్నాయి

ప్రశ్నించడం ఇప్పుడొక దేశ ద్రోహం
నిలదీయడం రాజద్రోహం
అధికారం కోసం అదును చూసి
మాటువేసి కొట్టడం నేటి ట్రెండ్ సెట్ రాజకీయం
చీకటి నిండిన రాజ్యంలో
గబ్బిలాలదే పెత్తనం అవుతుంది
అవినీతి నిండిన దేశంలో
ప్రశ్నించి, నినదించి నిలదీసే పులులూ ఉంటాయి

మీరు బెదిరిస్తే బెదిరే మీ బినామీలం కాదు
అల్లూరి వారసులం
అవినీతిపై ఎదురొడ్డి నిలిచే
భరతమాత పుత్రులం

మీ రాజకీయ దారికి అడ్డంటూ
అనర్హత వేటు కత్తిలా వేలాడితే
ఒక్క రాహుల్ గుండె వేల వేల గొంతులై
మీ భరతం పట్టి మీ రాజకీయ భవితను
భూస్థాపితం చేస్తాయి...!

– మహబూబ్ బాషా చిల్లెం
mehaboobbashachillem@gmail.com

స్వేచ్ఛ

పక్షికి స్వేచ్ఛ వుంటే
అది రెక్కలు విదిల్చి
గాల్లో చక్కెర్లు కొడుతుంది
నదికి స్వేచ్ఛ వుంటే
అది జలపట్టీలను కదిల్చి
రాళ్లపై నాట్యం చేస్తుంది
చెట్లకు స్వేచ్ఛ వుంటే
అవి పచ్చదనాన్ని ధరించి
ప్రపంచానికి ఇంకాస్త
అందాన్ని అద్దుతాయి

చిన్ని పాపకు స్వేచ్ఛ వుంటే
తన కలల పడవలను వర్షంలో విడిచి
ఊహల్లో ప్రయాణం చేస్తుంది
తరగతి గదికి స్వేచ్ఛ వుంటే
అది పిల్లలను మనసారా హత్తుకుని
నల్లబల్లపై దేశం భవిష్యత్ బొమ్మను
చిత్రిస్తుంది

– సుందరం

రావిశాస్త్రి 'కార్నర్ సీటు'.. పాత్రల్లో కథనాత్మకత

సమీక్ష

రావిశాస్త్రి కథకుడిగా, నవలాకారుడిగా తెలుగు సాహిత్యంపై చెరగని ముద్ర వేసిన వ్యక్తి. కింది తరగతి ప్రజల జీవితాన్ని సాహిత్యంలోకి తీసుకొచ్చిన రచయితగా, మాండలిక భాషా ప్రయోగవాదిగా వారి స్థానం ఆధునిక సాహిత్యంలో పదిలం. అలాంటి రావిశాస్త్రి శత జయంతి తెలుగు సాహిత్య చరిత్రలో ఓ మేలి మలుపు.

రావిశాస్త్రి కథల్లో సామాన్యులు, పీడితులు, తాడితులు, సంఘ బహిష్కృతులు పాత్రలుగా కనిపిస్తారు. సమాజంలోని కింది తరగతి ప్రజల జీవితం వ్యక్తమవుతుంది. ఆరుసారా కథలు, ఋక్కులు కథలు, విడిగా రాసిన కథలు, అన్నీ వారి సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి. కథా వస్తువు, నేపథ్యాల్లోనే కాదు, కథన పద్ధతుల్లోనూ వారిది భిన్నమైన శైలి. వారి 'కార్నర్ సీట్' కథలోని వస్తువును, శిల్పాన్ని, వాటి మధ్య ఉన్న సంబంధాన్ని పాత్రల దృష్ట్యా విశ్లేషించడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం. ఈ కథలో మానవ జీవన విధానమే కాదు, భౌతిక పరిస్థితులు, మానసిక స్థితులు, జీవుని వేదన వంటి ఎన్నో అంశాలను అద్భుతంగా చూపించాడు రావిశాస్త్రి.

ఈ కథలో ప్రధానంగా కనిపించేవి రెండే పాత్రలు. ఒకటి రాజు. రెండోది పచ్చకోటు వ్యక్తి. కథంతా రాజు పాత్ర నుంచే చెప్తాడు రయిత. రాజు మాటలు, వ్యక్తిత్వం, ఆలోచనలు, దృక్పథంలోంచి పచ్చకోటు వ్యక్తిని చెప్పే ప్రయత్నం చేస్తాడు. ఆ చెప్పే విధానంలో రాజు మాటతీరు, ప్రవర్తన వాటి ద్వారా వ్యక్తమయ్యే అతడి వ్యక్తిత్వం పాఠకులకు చేరుతుంది. అంతేకాదు పచ్చకోటు వ్యక్తి మాటతీరు, వేషధారణ, ప్రవర్తన రాజు చూసే, చెప్పే విధానంలోంచే అతడి స్వభావం కూడా తెలుస్తుంది. శిల్పపరంగా ఇదో అద్భుతమైన టెక్నిక్. ఒక పాత్రను మరో పాత్ర దృష్టిలోంచి చూడడం, చెప్పడం, వివరించడం, విశ్లేషించడం అనే కథన పద్ధతిని చాలా తక్కువమందే వాడగలరు. పచ్చకోటు వ్యక్తి పాత్రను పాఠకుడు నేరుగా అర్థం చేసుకోలేడు. పాత్రను, దాని తీరుతెన్నులను అంచనా వేయలేడు. ఎందుకంటే... ఆ అవకాశం రచయిత పాఠకులకు ఇవ్వలేదు. రాజు ద్వారానే చూడమంటాడు. అందుకే ఈ కథన పద్ధతి భిన్నమైంది. వైవిధ్యమైంది. సంక్లిష్టమైంది. చేయి తిరిగిన కథకుడు రావిశాస్త్రి ఈ టెక్నిక్‌ను అద్భుతంగా వాడారు.

రాజు పాత్ర ప్రవేశంతో 'కార్నర్ సీటు' కథ ప్రారంభమవుతుంది. రాజు మాటలు, ప్రవర్తన, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించే అనేక వర్ణనలు, సన్నివేశాలు, మాటలు కథలో కనిపిస్తాయి. ఇవి కేవలం రాజు పాత్రనే కాకుండా కథను విస్తృతం చేయడంలో, కథను ముందుకు నడిపించడంలో, మరో పాత్రను నిర్దేశించడంలో, నిర్ణయించడంలో, పరిధిని గీయడంలో, పాఠకులకు సూచనలు, సలహాలు, ఆలోచనలు ఇవ్వడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. రాజు పాత్ర ప్రవేశంలోనే అతడిలోని ఆందోళన కనిపిస్తుంది. నిలకడ, స్థిమితం లేని వ్యక్తిత్వం ద్యోతకమవుతుంది.

"ఏ క్షణంలో బయల్దేరిపోతుందో అనే ఆందోళనతో కుడిచేత్తో టిక్కెట్టూ, ఎడం చేత్తో తోలు సంచీ పట్టుకుని పరిగెత్తేడు రాజు ప్లాట్‌ఫారం వైపు"

అతను ఊరికి ఎందుకు వెళ్తున్నాడో చెప్పే సందర్భంలో, అతడు ఆ పనిని ఇష్టంతో చేయడం లేదు. తప్పదు కాబట్టి పెళ్లికి వెళ్తున్నాడు అనే విషయం వ్యక్తమవుతుంది. "మేనల్లుడి పెళ్ళికి వెళ్ళకపోతే బావుండదని బయల్దేరేడు. ఆ బండి తప్పిపోతే ఇహ పెళ్లికి వెళ్లినట్టే! బండి తప్పిపోయిందని చెప్పినా అక్కయ్య నమ్మదు. బావకి కోపం వస్తుంది. పెళ్లిళ్ల రోజులవడం చేత ట్రెయిన్‌లో జనం కిటకిటలాడుతున్నారు. ఎక్కడా ఖాళీ ఉన్నట్టు లేదు"

పచ్చకోటు వ్యక్తి కార్నర్ సీటులో కూర్చున్నప్పుడు, అతడి గురించి అన్న మాటల్లో అతడికి కార్నర్ సీటు దొరికిందన్న జెలసీ రాజులో కనిపిస్తుంది. తనకు దొరకలేదు అన్న కోపం కూడా వ్యక్తమవుతుంది. "నేనెక్కడ ముందుగా వెళ్లి అక్కడ కూర్చుంటానో అని జోరుగా పరుగులెత్తిపోయి మరీ కూర్చున్నాడు దొంగవెధవ" అని తిట్టుకుంటాడు. "వీడి పిండాకూడుగాని పచ్చరంగు కోటు తొడుక్కోవడం ఏమిటి?" అని ఎగతాళిగా తనలో తాను అనుకుంటాడు.

అతడికి పేపర్లో వార్తలేవి నచ్చకపోవడం, యుద్ధం గురించిన వార్తల గురించి అతడు వెధవగోల అని వ్యాఖ్యానించడం, పచ్చకోటువాణ్ణి 'ఎక్కడ దిగుతావు?' అని ప్రశ్నించడం. అతడు విసుక్కొని సమాధానం చెప్పకపోయేసరికి 'వీడికి పొగరు, దౌర్భాగ్యపు వెధవ, దిష్టిపిడతా' అని కొరకొరగా చూడ్డం... వంటివన్నీ రాజు వ్యక్తిత్వాన్ని, కార్నర్ సీటు కోసం అతడు పడే తపనని తెలియజేస్తాయి. పచ్చకోటు వ్యక్తి టిక్కెట్టు కొని ఉండడని ఊహించుకోవడం, టీసీ వస్తే దించేయాలని ఆలోచన చేయడం, రైల్వే డిపార్ట్‌మెంటు వాళ్లను తిట్టటం, అతడికి క్షయవ్యాధి ఉండొచ్చని భావించటం, మరో స్టేషన్ రాగానే ట్రెయిన్ దిగిన ఇద్దరు బికార్లతో "ఈ బికారి కూడా ఇక్కడే దిగిపోయే బావుణ్ణు" అని అనుకోవటం "ఫకీరు వెధవ! శనిదేవత" అని తిట్టడం... వంటివన్నీ రాజులోని అసమంజస ఆలోచనలను, వ్యక్తిత్వ లోపాలను తెలియజేస్తాయి. కేవలం తనకు నచ్చిన కార్నర్ సీటులో అతడు కూర్చున్నాడన్న జెలసీతోనే ఇవన్నీ ఆలోచిస్తాడు. ఇవి రాజు వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించే సన్నివేశాలు, మాటలు.

ఇలా రాజు పాత్రను అతడి ఆలోచనా ధోరణి నుంచి, మాటల తీరునుంచి పాఠకులకు అంచనా వేసే అవకాశం రచయిత కల్పించాడు. అవన్నీ అతడిని చెడుగా అంచనా వేసేవే. రాజులోని దుష్ట స్వభావాన్ని సూచించేవే. కానీ పచ్చకోటు వ్యక్తి మరణించిన తర్వాత రాజు పాత్రలో మార్పు కనిపిస్తుంది. చావు మనిషి ప్రవర్తనను, మాటలను, దృక్పథాన్ని, వ్యక్తిత్వాన్ని ఎలా మారుస్తుందో రాజు పాత్రను గమనిస్తే అర్థమవుతుంది. "చావంటే ఎంత భయం! చచ్చినవాడి సీట్లో కూర్చుందికే భయం, అనుకొని ఖాళీ అయిన కిటికీ కార్నర్ సీట్లో కూర్చుందామా మాన్దామా అని ఆలోచించి "కూర్చోడానికి నాకు భయం లేదు. కాని తరువాత చూద్దాం" అని అప్పటివరకు తనకి ఎంతో ఇష్టమైన కార్నర్ సీట్ ఖాళీగా ఉన్నా రాజు కూర్చోడు." అంతేకాదు, అతడి మరణం తర్వాత రాజు ఆలోచనలు పరిపరి విధాలుగా ఉంటాయి. అతడిని శత్రువుగా చూశానని కూడా మర్చిపోతాడు. దిగులు పడతాడు. పొగరు, వెధవ, బికారి అని తిట్టుకున్న మనసుతోనే అతడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాల గురించి ఆలోచిస్తాడు. ఇది రాజుపాత్రలో వచ్చిన పరిణామం. చావు ద్వారా వచ్చిన మార్పు. పరిచయం లేని, సంబంధం లేని, మాట కూడా సరిగా మాట్లాడని మరో వ్యక్తి గురించి మరణానికి ముందు, మరణం తర్వాత ఓ వ్యక్తి ఆలోచనల పరంపరే ఈ కథ.

◆◆◆

రెండో పాత్ర పచ్చకోటు వ్యక్తిని కూడా రావిశాస్త్రి రాజు కోణం నుంచి, అతడి ఆలోచనల నుంచి, అతడి దృష్టి నుంచి వర్ణించే, వివరించే ప్రయత్నం చేశాడు. ఈ వివరాల్లోనుంచే రెండో పాత్రను మనం అర్థం చేసుకోవాలి. అంచనా వేసుకోవాలి. ఒక పాత్ర, మరో పాత్రకు ఆధారమవడం ఈ కథలోని టెక్నిక్.

పచ్చకోటు వ్యక్తిని రాజు తోసేయబోవడంతో ఆ పాత్ర కథలోకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత రాజు కూర్చుకోవాలనుకున్న కార్నర్ సీటులో ఒక్క అడుగు ముందడుగు వేయడం వల్ల అతడు వెళ్లి కూర్చుంటాడు. ఆ తర్వాత అతడి భౌతిక రూపాన్ని రాజు చూసిన విధానం కనిపిస్తుంది. 'పచ్చకోటు చెప్పలేనంతగా మాసింది. అతడు తొడుక్కున్న షర్టు తెల్లగా పువ్వులా ఉంది. కట్టుకున్న మాసీ మాయని పంచ అక్కడక్కడా చినిగి ఉంది. నెత్తి మీద పెట్టుకున్న నల్లటి మరాఠీ టోపీ కింద జుత్తు బాగా పండిపోయినట్టు కనిపిస్తోంది. అతని వయసు నలభై సంవత్సరాలకి మించకపోవచ్చు. ముక్కు చాలా ఎత్తుగా ఉండడం చేతా, కళ్ళు చాలా లోతుకు పోవడం చేతా, మనిషి గెద్దలా ఉన్నాడు. అతడు ఎవ్వరి వైపూ చూడ్డంలేదు. కిటికీలో ఎడం చెయ్యి ఆన్చుకొని, కాల్తున్న సిగరెట్టు కుడిచేత్తో పట్టుకొని ఏదో ఆలోచిస్తూ కూర్చొన్నాడు.'

ఈ వర్ణనను బట్టి అతడు బాగా బతికి, ప్రస్తుతం చితికిపోయిన వ్యక్తి అని అర్థమవుతుంది. కష్టాలు, నష్టాలు అతడిని వెంటాడుతున్నాయేమో అనే ఆలోచన పాఠకుడికి కలుగుతుంది. కథలోని రాజు ఆలోచనలు అతడి వ్యక్తిగతం అయినా, పచ్చకోటువాని భౌతిక రూపం, దుస్తులు, అతడి వాలకం పాఠకుడిలో ఒక విధమైన అతడి పట్ల ఒక విధమైన నిర్వేదాన్ని కలిగిస్తుంది. ఆసక్తిని పెంచుతుంది.

"మీరెక్కడండీ దిగుతారూ?" అని రాజు ప్రశ్నించినప్పుడూ అతడు జవాబు చెప్పకపోవటం, తీవ్రంగా ఆలోచిస్తూ సిగరెట్టు మాటిమాటికి పీల్చడం, ఎండిన పెదవుల్ని తడిచేసుకోవటం, లోతుకుపోయిన కళ్ళతో లోపల లోతుల్లోకి చూసుకుంటున్నాడు" అని రాజు చెప్పడంలోనే అతడి మానసిక ప్రవృత్తి, ఆందోళన, అస్తవ్యస్తమైన చిత్తంతో ఉన్నాడని అర్థమవుతుంది. ఇక "పచ్చకోటువాడు ఏదో నిశ్చయానికి వచ్చినట్టుగా గాబాల్న లేచి కంపార్ట్‌మెంట్‌లోంచి వెనక గుమ్మంలోంచి వెనకవైపుకు దిగిపోయాడు" అన్న మాటల్లో ఈ పాత్ర ద్వారానే కథ మలుపునకు తిరుగుతుంది అని పసికట్టవచ్చు.

అలాగే చనిపోయే ముందు అతడిని రాజు చూసిన విధానం... 'గర్వంగా ఠీవిగా ఉన్నాడు. అతని కళ్లలో వెలుగు కనిపిస్తోంది. అతన్లో ఏదో తేజస్సు ప్రజ్వరిల్లుతున్నట్లుగా ఉంది. జగత్తునంతా తృణీకరించి చూస్తున్నట్టుగా ఉన్నాడు. నిర్లక్ష్యంగా నిటారుగా నిల్చున్నాడు". దీనినిబట్టి అతడు తీసుకున్న నిర్ణయం ఎంత తీవ్రమైందో, అతడు ఏదో చేయకూడని కార్యానికి సిద్ధమయ్యాడన్న భావి సూచనను కూడా గమనించవచ్చు. పాత్ర మానసిక స్థితిని చెప్పడం ద్వారా ఆ పాత్ర భవిష్యత్ కార్యాచరణని సూచించడం గమనించవచ్చు. కేవలం పాత్రోచిత కథనంలో నడిచే ఇలాంటి కథన నిర్మాణంలో ఇలాంటివి మనకు అరుదుగా దొరుకుతాయి. పచ్చకోటువాని మాట, ప్రవర్తన వెనక ఏముందో, ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు ఏమిటో... రచయిత చెప్పడు. పాఠకుడికి ఊహకు, ప్రతిభకు వదిలేశాడు.

కథలో కనిపించే మరో మూడు అప్రధాన పాత్రల గురించి కూడా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. రెండు పచ్చకోటు వ్యక్తి చనిపోయినప్పుడు ప్రవర్తించే తీరును రాజు పాత్ర ద్వారా చెప్పిస్తాడు రచయిత రావిశాస్త్రి. ఒకటి కూలీ మనిషిలా కనిపించే ఆడమనిషి. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తుంది. మనిషి మరణాన్ని చూసిన ఆమె జాలితో, గుండెబరువును ఆపుకోలేక ఏడుస్తుంది. "నిండు ప్రాణమా, మజాకానా? పోతే ఏడుపు రాదూ" అని కళ్ళు తుడుచుకుంటుంది. సహజమైన మానవత్వం కలిగిన మానవ ప్రవృత్తికి ఈ పాత్ర నిదర్శనం. మరో పాత్ర "చనిపోయిన పచ్చకోటు వ్యక్తి నాకు తెలుసు" అని చెప్పుకోవడం వల్ల జనాల్లో గుర్తింపును కోరుకుంటుంది. కానీ నిజానికి అతడు పచ్చకోటు వ్యక్తితో మాట్లాడికాని, అతడి ఎదురుగా కూర్చొని కానీ ఉండడు. చావులో కూడా తమ గొప్పలను ప్రదర్శించే వాళ్లను సూచించే పాత్ర ఇది. మూడోది పచ్చకోటు వ్యక్తి చనిపోయిన తర్వాత అదే సీటులో వచ్చి కూర్చొని, అతడు కూర్చున్న సీటు అని రాజు ద్వారా తెలుసుకొన్నాక, భయంతో అక్కడ నుంచి వెళ్లిపోతుంది. మనిషికి చావంటే ఎంతో భయమో తెలియజేస్తుందీ పాత్ర.

'కార్నర్ సీటు' కథ శిల్పపరంగా ఉన్నతమైంది. కథా వస్తువును ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన భూమిక వహించేది రాజు పాత్ర. రెండోదైన పచ్చకోటు వ్యక్తి ఆత్మహత్యతో కథను మలుపుతిప్పడంతో పాటు మొదటి పాత్ర వ్యక్తిత్వాన్ని మార్చేస్తుంది. అలాగే నేపథ్యం ప్రయాణం అయినా అక్కడక్కడా వర్ణనలు వాస్తవికతతో కూడి పాత్రల స్వభావాన్ని, వ్యక్తిత్వాన్ని, పరివర్తనను ప్రతిబింబిస్తున్నాయి. నిజానికి ఇదో కొత్త కథా టెక్నిక్.

– డా.ఎ.రవీంద్రబాబు
80086 36981

మానవత్వమే రంగస్థల సందేశం

సందర్భం

మార్చి 27 ప్రపంచ రంగస్థల దినోత్సవం. ఈ ఏడాది ప్రపంచ రంగస్థల దినోత్సవ సందర్భంగా ఈజిప్ట్‌కు చెందిన నటి సమీహా అయూబ్ సందేశం ఇచ్చారు. సమీహా ఈజిప్షియన్ ... కైరోలోని శుబ్రా పరిసరాల్లో జన్మించారు. ఆమె 1953లో హయ్యర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్ నుంచి పట్టభద్రురాలైంది. అక్కడ ఆమెకు ప్రసిద్ధ నాటక రచయిత జాకీ తులైమత్ బోధించారు. రబా అల్‌– అదావియా, సెక్కత్ అల్‌–సలామా, బ్లడ్ ఆన్ ది కర్టెన్స్ ఆఫ్ ది కాబా, అఘా మెమ్నోన్, ది కాకేసియన్ చాక్ సర్కిల్‌తో సహా ఆమె కళాత్మక కెరీర్‌లో రంగస్థలంపై ఆమె చేసిన ప్రదర్శనలు సుమారు 170 నాటకాలు. ఆమె చాలా నాటకాలు, సినిమా, టెలివిజన్‌కు కూడా చాలా రచనలు చేశారు. చలనచిత్రంలో ఆమె ది ల్యాండ్ ఆఫ్ హిపోక్రసీ, ది డాన్ ఆఫ్ ఇస్లాం, విత్ హ్యాపీనెస్, అమాంగ్ ది రూయిన్స్, టెలివిజన్‌లో అనేక చిత్రాల ద్వారా ప్రత్యేకత పొందింది. పలు గౌరవాలూ, పురస్కారాలూ పొందారు.

సమీహా అయూబ్

ఆమె సందేశ పూర్తి పాఠం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న రంగస్థల కళాకారులందరికీ, ఈ సందేశాన్ని రాస్తూ, ఆనందంతో ఉప్పొంగిపోతున్నాను. మనమందరం అనుభవించే థియేటర్, నాన్‌–థియేటర్ కళాకారుల కళాత్మక బరువుతో నా ప్రతి అణువూ వణుకుతోంది.

నేటి ప్రపంచ స్థితిగతుల మధ్య నలిగిపోతూ, ఒత్తిళ్లు, మిశ్రమ భావాలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. స్థిరత్వం అనేది లేక మన భౌతిక ప్రపంచంపై మాత్రమే కాకుండా మన ఆధ్యాత్మిక ప్రపంచంపై, మన మానసిక ప్రశాంతతపై కూడా వినాశకరమైన ప్రభావాలను కలిగి ఉన్న సంఘర్షణలు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలపరంగా ఈ రోజు మన ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రతి సంక్షోభానికి ప్రత్యక్ష సాక్షులం.

గర్జించే సముద్రం మధ్యలో సుదీర్ఘ సంచారం తర్వాత దానిని సురక్షితమైన నౌకాశ్రయానికి చేర్చాలనే ఆశతో అది తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. మన ప్రపంచం ఇంతగా ఒకప్పటి కంటే, ఒకదానికొకటి మరింత సన్నిహితంగా ఎప్పుడూ అనుసంధానించబడలేదు. కానీ అదే సమయంలో అది ఈనాటి కంటే ఒకదానికొకటి మరింత వైరుధ్యంగా, దూరంగా ఉండబోతోంది. మన సమకాలీన ప్రపంచం మనపై చూపించే నాటకీయ వైరుధ్యం ఇక్కడే ఉంది. భౌగోళిక సరిహద్దుల అన్ని అడ్డంకులను బద్దలు కొట్టే వార్తలు, ఆధునిక సమాచార ప్రసారాల పరంగా మనమందరం చూస్తున్నదే ఐనప్పటికీ, ప్రపంచం చవిచూస్తున్న సంఘర్షణలు ఉద్రిక్తతలు తార్కిక అవగాహన యొక్క పరిమితులను మించిపోయాయి. ఈ స్పష్టమైన కలయికల మధ్య సృష్టించబడిన, మానవత్వపు నిజమైన సారాంశం యొక్క సరళమైన రూపంలో మనలను దూరం చేసే మౌలిక విభేదాలు ఉన్నాయి. రంగస్థలం– దాని అసలు సారాంశం మానవత్వపు నిజమైన సారం ఆధారంగా పూర్తిగా మానవ చర్యలమయమైన జీవితం.

మన గొప్ప మార్గదర్శకుడు కాన్‌స్టాంటిన్ స్టానిస్లావ్‌స్కీ మాటల్లో చెప్పాలంటే, "మీ బురద కాళ్ళతో థియేటర్‌లోకి ఎప్పుడూ రాకండి. మీ దుమ్ము, ధూళిని బయట వదిలివేసి లోనికి రండి. మీ చిన్న చిన్న చింతలు, గొడవలు, చిన్న ఇబ్బందులు – మీ జీవితాన్ని నాశనం చేసే అనేక విషయాలు, ఇంకా మీలోని కళలను మీ దృష్టిని మరల్చకుండా, వాటిని ప్రవేశ ద్వారం వద్ద వదిలి రండి." "మనం ఒక దశపై పూర్తిగా అదుపులో ఉంచుకొనప్పుడు, ఒక మనిషి కోసం మనందరికీ ఉన్న ఒకే ఒక జీవితంతో మనం కలిసికట్టుగా దానిని అదుపులో ఉంచుకుందాం, కానీ ఈ జీవితానికి మనల్ని విడదీసే గొప్ప సామర్థ్యం కూడా ఉంది. ఈ ప్రపంచంలో మనం ప్రభావితం చేసి అనేక మంది జీవితాల్ని మార్చడానికి, పున:సృజన చేయండి, తద్వారా అది మరింత జీవచైతన్యం పొందుతుంది, అభివృద్ధి చెందుతుంది. ఇతరులకు దాని సువాసనలను పంచుతుంది.

నాటక ప్రపంచంలో నాటక రచయితలు, దర్శకులు, నటులు, దృశ్యబంధ నిపుణులు, కవులు, సంగీత విద్వాంసులు, కొరియోగ్రాఫర్లు, సాంకేతిక నిపుణులు,వీరు వారనే మినహాయింపు లేకుండా మనం పరిశ్రమించేది– మనం కలిసికట్టుగా ఒకే వేదికపైకి రాకముందు అప్పటికి లేని సమిష్టి జీవితాన్ని సృష్టించే పనుల్లో కృషి చేద్దాం. ఈ జీవితాన్ని ఒడిసి పట్టుకునే శ్రద్ధ, చాతుర్యం గల చేతికి, దానిని స్వీకరించే ప్రేమపూర్వక హృదయానికి, దానితో సహాభూతి, దయ, చూపగల హృదయానికీ, మానవ మనుగడకు అవసరమైన కార్యకారణాలను అందించే తెలివి గల మనస్సుకు అప్పగిద్దాం.

చీకటిలో మెరుస్తూ, రాత్రి చీకట్లను వెలిగిస్తూ, దాని చల్లదనాన్ని వెచ్చదనంతో నింపే మండే కుంపటిలాగా... రంగస్థలంపై మనం చేసేది– శూన్యం నుంచి సృష్టించడం అని నేను చెప్పడంలో అతిశయోక్తి లేదు. జీవితానికి శోభనిచ్చేది మనమే. దాన్ని సాకారం చేసేది మనమే. దాన్ని చైతన్యవంతంగా, అర్థవంతంగా తీర్చిదిద్దేది మనమే. దానిని అర్థం చేసుకోవడానికి మనమే సాధన సంపత్తిని అందిద్దాం.

అజ్ఞానం, అతివాదం అనే చీకట్లను ఎదుర్కొనేందుకు కళల వెలుగును ఉపయోగించుకునే వాళ్లం కావాలి మనం. ఈ లోకంలో జీవచైతన్యం ఆవరించుకునేలా మనం జీవిత దార్శనిక సిద్ధాంతాన్ని స్వీకరించిన వాళ్లమౌదాం. దీనికోసం, మేము మా కృషి, సమయం, చెమట, కన్నీళ్లు, రక్తం, నరాల సత్తువను, ఈ ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించడానికి మనం చేయవల్సిన ప్రతిదాన్ని, సత్యం, మంచితనం, సౌందర్యాత్మక విలువలను పరిరక్షించడమే జీవితానికి అర్హమైన ఉత్కృష్టమైన కార్యమని ధృఢంగా విశ్వసిస్తున్నాను. ఆవిధంగా మనందరం జీవించాలి.

అన్ని కళలకు జన్మదాత 'రంగస్థలం'. మనమంతా కలిసికట్టుగా నిలబడి, భుజం భుజం కలిపి, మన మన రంగస్థల వేదికలపై మనకు చేతనైనట్లుగా, మనదైన స్వరంలో ఉచ్చరించి, మనలోంచి మాటల ఊటలతో బయటకు రావాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మొత్తం ప్రపంచం యొక్క మనస్సాక్షిని మేల్కొల్పడానికి, మనిషి తాను కోల్పోయిన సారాన్ని మీలో ప్రతి ఒక్కరూ శోధించడానికి. స్వేచ్ఛ, సహనం, ప్రేమ, సానుభూతి, సున్నితత్వాన్ని గౌరవించే వ్యక్తులుగా, క్రూరత్వం, జాత్యహంకారం, రక్తపాత సంఘర్షణలు, ఏకపక్ష ఆలోచనా ధోరణిని ఇంకా తీవ్రవాదంపై అతి నీచమైన రూపాన్ని తిరస్కరించడానికి మిమ్మల్ని మీరు అనుమతించుకోండి.

మనిషి వేల సంవత్సరాలుగా ఈ భూమి మీద, ఈ ఆకాశం కింద నడిచాడు. అలాగే నడుస్తూనే ఉంటాడు. కాబట్టి యుద్ధాలు రక్తపాత సంఘర్షణల బురద నుంచి అతని పాదాలను బయటకు తీయండి. వాటిని వేదిక తలుపు వద్ద వదిలివేసి రమ్మని అతన్ని ఆహ్వానించండి.

బహుశా సందేహాస్పదంగా మారిన మన మానవత్వం మరోసారి వర్గీకృత నిశ్చయంగా మార్చుకుందాం. అప్పుడే మనమందరం మానవులమని, ఆ మానవత్వంలో మనమందరం సోదరులమని గర్వపడటానికి నిజమైన అర్హత సాధించేలా చేస్తుంది. మొట్టమొదటి నటుడు తొలినాటి వేదికపై కనిపించినప్పటి నుంచి ఉన్న ప్రతి కల్మషాన్నీ కడిగివేసుకుని, అవసరమైతే ఎదుర్కోవడంలో అగ్రగామిగా ఉండటమే మన లక్ష్యంగా పెట్టుకుందాం. నాటక రచయితలు, సమస్త కళాకారులు జ్ఞానోదయ జ్యోతిని మోసేవారు అని నేను విశ్వసిస్తూ నా సందేశాన్ని ముగిస్తాను.

– సమీహా అయూబ్
(తెలుగు : మల్లేశ్వరరావు ఆకుల)

అద్దంలో తను..

అద్దంతో మొరపెట్టుకున్నా
తను వచ్చినపుడు
మౌనంగా వుండమని !
ఎవరు పట్టించుకున్నారని
ఇద్దరి మధ్యా తుంపరలాంటి
తడితడి గుసగుసలే
ముసిముసినవ్వుల సెలయేర్లు
గుండెలపై ఎన్ని ప్రవహించాయో
తనువంతా ప్రేమ మొలకల పులకలే
అద్దానికైనా వుండొద్దూ
దయలేని అద్దానికైనా వుండొద్దూ
నా వొంటరితనం తనకు పరిచయమే
కదా
వినిపించుకున్న దెప్పుడని?
స్వచ్ఛమైన నీలాకాశంలా
ఎప్పుడెప్పుడు తనొస్తుందా అని
విరబోసుకుని నిలువుకాళ్ళ జీతగాడిలా
కళ్ళలో వత్తులేసుకొంటుంది
ఈమారు తను రాకముందే
తనివితీరా అద్దాన్ని ముద్దాడుతాను
అంత ప్రేమగా జీవితాన్ని ఎవరూ
ప్రతిబింబించలేరు కదా ?

– డాక్టర్ పెరుగు రామకృష్ణ
98492 30443

31న 'ఊహలకే ఊపిరొస్తే' ఆవిష్కరణ

శోభకత్ ఉగాది సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, హైదరాబాద్ పాత నగర కవుల వేదిక కృష్ణవేణి టాలెంట్ స్కూలు సంయుక్త ఆధ్వర్యంలో కె.హరనాథ్ గారి 'ఊహలకే ఊపిరొస్తే' కవితా సంపుటిని ఎమ్మెల్సీ సురభిదేవి ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి సమావేశమందిరం మొదటి అంతస్తులో 31.3.2023 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుంది. వేమిరెడ్డి నరసింహారెడ్డి, జూలూరి గౌరీశంకర్, డా. కారుకాల అనితారెడ్డి, మామిడి హరికృష్ణ, పులిపాక సత్యమూర్తి, ఎ. కామేశ్వరరావు, ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొంటారు. అనంతరం అభినందన సత్కారం, కవి సమ్మేళనం ఉంటాయి.

– కె.హరనాథ్, కన్వీనర్
హైదరాబాద్ పాత నగర కవుల వేదిక

కథాసంపుటాలకు ఆహ్వానం

హాసినీ రామ చంద్ర (H R C) లిటరరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త కథా రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో కథా సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. 2022 జనవరి – 2023 మార్చి మధ్య వెలువడిన తొలి కథా సంపుటాలు మాత్రమే పంపాలి. ఆ సంపుటి ఇప్పటివరకు ఏ పోటీలో బహుమతి వచ్చినదై ఉండకూడదు. అటువంటి తొలి కథా సంపుటాలకు ప్రముఖ సాహితీ వేత్తల నిర్ణయం ప్రకారం ప్రథమ, ద్వితీయ, తతీయ ప్రోత్సాహాలుగా రూ 5 వేలు, 3 వేలు, 2 వేలు అందజేస్తాము. కథా సంపుటాలు చేరటానికి చివరి తేదీ : 30-04-2023. **చిరునామా :** సుభాషిణి తోట, డోర్ నెం : 15-13-309, బ్యాంకు కాలనీ, ఎస్‌బిఐ దగ్గర, ఖమ్మం – 507002. మొబైల్ నెం. 95028 18774

రచనలకు ఆహ్వానం

ఈ పేజీలో ప్రచురణార్థం రచయితల నుంచి సాహిత్య వ్యాసాలను, సాహిత్య విమర్శలను ఆహ్వానిస్తున్నాం. వ్యాసాలను కంపోజు చేసి పంపేవారు సాఫ్ట్ కాపీని, పిడిఎఫ్‌ని కలిపి పంపాలి. సమకాలీన రచనలపై విమర్శనాత్మక వ్యాసాలకు ప్రాధాన్యం ఉంటుంది. పుస్తకాలను, వ్యాసాలను కింది చిరునామాకు పంపాలి. అక్షరం, ప్రజాశక్తి కార్యాలయం, తాడేపల్లి, అరవిందా స్కూలు దగ్గర, గుంటూరు జిల్లా..
prajasavvadi@gmail.com

'ఉపాధి' తెగ్గోసిన బిజెపి సర్కార్

- నిధుల కోత, యాప్ ఆధారిత హాజరుతో కార్మికులకు ఇక్కట్లు
- జనవరిలో పదిశాతం పడిపోయిన పని
- నెట్‌వర్క్, ఇతర సాంకేతిక సమస్యలే కారణం
- వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పోర్టల్ సమాచారం

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఉపాధికి హామీని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పని తీరు ఆశించినంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ చట్టాన్ని క్రమక్రమంగా నిరుగారుస్తున్నది. ఏటికేడు బడ్జెట్‌లో కోతలు.. ఈ ఏడాది కొత్తగా తీసుకొచ్చిన యాప్ ఆధారిత హాజరుతో సాంకేతిక సమస్యలు.. లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యంగా జరపటం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో పథకం ఆశించిన లక్ష్యాలను చేరడం లేదు. లబ్ధిదారుల ఉపాధికి గండి కొడుతున్నది.

న్యూఢిల్లీ : ఇటీవల ఉపాధి హామీ చట్టంలో మోడీ ప్రభుత్వం అనేక మార్పులను తీసుకొచ్చింది. ఎప్పటిలాగే ఈ పథకానికి ఇటీవల బడ్జెట్‌లోనూ భారీ మొత్తంలో కోతలను విధించి తక్కువ మొత్తంలో నిధులను కేటాయించింది. మరోవైపు, ఉపాధి పథకం కింద పనిని పొందే కుటుంబాలు, లబ్ధిదారుల హాజరు కోసం యాప్ ఆధారిత హాజరును ప్రవేశ పెట్టారు. ఫలితంగా ఉపాధి హామీ పని అట్టడుగుకు చేరి ఈ ఏడాది జనవరిలో గత నెలతో పోల్చితే పది శాతం పడిపోయింది. ఆ ట్రెండ్ ఫిబ్రవరిలో, మార్చిలోనూ కొనసాగుతున్నది. మార్చిలో ఇది మరింత దారుణానికి పడిపోయింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పోర్టల్‌లో ఈ విషయం వెల్లడైంది.

వెబ్ పోర్టల్ సమాచారం ప్రకారం.. గతేడాది డిసెంబర్‌లో 1.85 గ్రామీణ కుటుంబాలు ఈ పథకం కింద ఉపాధిని పొందాయి. అయితే, ఈ ఏడాది జనవరి నుంచి జాతీయ మొబైల్ పర్యవేక్షణ సేవ (ఎన్ఎంఎంఎస్) యాప్ ద్వారా హాజరును తప్పనిసరి చేశారు. దేశంలోని అనేక మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు తమ హాజరు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పని చేసినప్పటికీ యాప్‌నకు సంబంధించి, ఇతర సాంకేతిక కారణాల కారణంగా యాప్ అటెండెన్స్‌లో వారు హాజరుకానట్టు చూపిస్తున్నది. దీంతో ఇప్పటి వరకు దాదాపు ఈ మూడు నెలల కాలంలో పనిలో తగ్గుదల కనిపించింది. ఈ తగ్గుదల కాలం ద్వారా వచ్చే తగ్గుదల కాదని విశ్లేషకులు తెలిపారు. యాప్ ఆధారిత హాజరులో లోపాలే పని తగ్గుదలకు కారణమై ఉండొచ్చని చెప్పారు. గత గణాంకాలను చూస్తే సాధారణంగా డిసెంబర్ మాసంతో పోలిస్తే జనవరి, ఫిబ్రవరి నెలల్లో పథకం కింద పని పెరుగుదల ఉంటుంది. 2018-19 గణాంకాల ప్రకారం.. 2018 కంటే 2019 జనవరిలో పని పెరుగుదల 9 శాతం నమోదు కావడం గమనార్హం.

16 శాతం మందికి అందని పని

ఇక తాజా గణాంకాలను చూస్తే ఈ ఏడాదిలో ఇప్పటి వరకు (మార్చి 25 నాటికి) పథకం కింద దాదాపు 10.24 కోట్ల మంది వ్యక్తులు పనిని కోరారు. వీరిలో 8.6 కోట్ల మంది పనిని పొందారు. 1.64 కోట్ల మందికి పథకం మొండి చేయిని చూపించింది. పని కోరుకున్నవారిలో వీరి సంఖ్య 16 శాతం కావడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో 1.85 కోట్ల కుటుంబాలు ఉపాధిని పొందగా.. జనవరికి అది 1.67 కోట్లకు పడిపోయి ఫిబ్రవరిలోనూ అదే సంఖ్యను నమోదు చేసింది. ఇక మార్చిలో (25వ తేదీ నాటికి) అది 1.15 కోట్లకు పడిపోవడం గమనార్హం.

రూ. 3630 కోట్ల చెల్లింపులు ఆలస్యం

ఈ ఏడాది ఉపాధి కార్మికులకు చేసే చెల్లింపులు కోట్ల రూపాయల మేర పేరుకుపోవడం ఆందోళనను కలిగిస్తున్నది. గతేడాదితో పోలిస్తే బకాయిలు 64 శాతం పెరిగాయి. గతేడాది ఆలస్యంగా (16 రోజులు లేదా అంతకంటే ఎక్కువ రోజుల తర్వాత) జరిపిన వేతనాల మొత్తం రూ. 2213 కోట్లుగా ఉంటే.. ఈ ఏడాది అది రూ. 3,630 కోట్లకు చేరటం గమనార్హం. ఇక నైపుణ్యం లేని కార్మికులకు పెండింగ్ బకాయిలు గతేడాది రూ. 424 కోట్లు ఉండగా.. అది ఈ ఏడాది రూ.1010 కోట్లకు (138 శాతం పెరుగుదల) చేరింది.

నిధుల తగ్గింపు

2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకానికి జరిపిన కేటాయింపులు రూ. 73,000 కోట్లు. అలాగే, ఏడాదిపాటు జరిపిన అదనపు కేటాయింపులు కలుపుకొని బడ్జెట్ సవరణ అంచనా రూ. 89,400 కోట్లకు చేరింది. అయితే, 2021-22లో వాస్తవ బడ్జెట్ రూ. 98,467.85 కోట్ల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన దాని కంటే రూ. 11,921 కోట్లు అధికంగా ఖర్చు కావడం గమనార్హం. అది అంతకు ముందు ఏడాది రూ. 4162 కోట్లుగానే ఉండటం గమనించాల్సిన అంశం.

'మహా' స్థానిక సంస్థల బరిలో బిఆర్ఎస్

- నాందేడ్ సభలో కెసిఆర్ వెల్లడి

నాందేడ్ : మహారాష్ట్రలోనూ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు తెలిపారు. ఆదివారం నాందేడ్ జిల్లాలోని లోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బిజెపిపైనా, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పైనా తనదైన శైలిలో కెసిఆర్ విమర్శలు గుప్పించారు. మహారాష్ట్రలో కెసిఆర్‌కు పనేంటి? అని ఫడ్నవీస్ ప్రశ్నించడాన్ని బిఆర్ఎస్ అధినేత తీవ్రంగా తప్పుబట్టారు. దేశ పౌరుడిగా ఎక్కడైనా వెళ్లే హక్కు తనకుందన్నారు. రైతులు, పేదల సమస్యలు పరిష్కరిస్తే తాను అడుగుకూడా పెట్టబోనని, కానీ సమస్యల పరిష్కారమయ్యేదాకా పోరాడుతూనేవుంటామని చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సమరంలో బిఆర్ఎస్‌ను గెలిపించాలని, మహారాష్ట్రలోని ప్రతి జిల్లా పరిషత్‌పైనా గులాబీ జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. తమను గెలిపిస్తే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో సభలు నిర్వహించాలని తమకు వినతులు వస్తున్నాయన్నారు. తదుపరి సభ షోలాపూర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 'నాతో కలిసి యుద్ధం చేయండి. నీళ్లొస్తాయి. దేశంలో పెద్ద ఎత్తున వనరులున్నా కరెంటు కూడా ఇవ్వలేకపోతున్నారు. అపార బొగ్గు నిల్వలున్నా అవసరమైనంత విద్యుత్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారు నీళ్లు కూడా అవసరానికి మించి ఉన్నాయి. 361 బిలియన్ టన్నుల బొగ్గు మన దగ్గర ఉంది. కానీ కరెంట్ ఇచ్చే పరిస్థితి లేదు.' అని ఆయన పేర్కొన్నారు. విద్యుత్, సాగునీరు సమస్యలు పరిష్కరించేందుకు తమతో కలిసివస్తే ఉమ్మడి పోరు సల్పుదామని ఆయన కోరారు. అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రంలో తెలంగాణ తరహాలో దళితబంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జన్మస్థానం మహారాష్ట్రలోనే ఉన్నా..ఇక్కడి ప్రజలకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని, నేలంతా ఎండిపోయి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం

- సమాజ్‌వాదీ అధినేత అఖిలేష్ ఆందోళన

న్యూఢిల్లీ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలతో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనర్హత వేటుపై కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష చేయడం పట్ల ఆ పార్టీని అభినందిస్తున్నానని అన్నారు. ఆయా రాష్ట్రాల్లో బిజెపిపై పోరాటం చేస్తోన్న ప్రాంతీయ పార్టీలకే జాతీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని అఖిలేష్ కోరారు. ఇక నుంచి కాంగ్రెస్ చేస్తోన్న ఆందోళనలకు మద్దతు పలుకుతారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా..రాహుల్‌కు తాము సానుభూతి ప్రకటిస్తామా..? లేదా అనేది ముఖ్య విషయం కాదని, దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మనుగడ సాగిస్తాయా అనేదే ప్రధాన అంశమని ఆయన పేర్కొన్నారు. 'ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా చేసుకొని సిబిఐ, ఇడి, ఐటి విభాగాలు దాడులు చేస్తున్నాయి. అది ములాయం కావచ్చు, లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, స్టాలిన్, కేసీఆర్, ఆమ్‌ఆద్మీ పార్టీ.. ఇలా అన్ని పార్టీలను కేంద్రంలోని పార్టీలు లక్ష్యంగా చేసుకున్నాయి' అని అఖిలేష్ యాదవ్ విమర్శించారు.

డిస్‌క్వాలిఫైడ్ ఎంపి

- ట్విటర్ బయోలో మార్పులు చేసిన రాహుల్

న్యూఢిల్లీ : పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా, డిస్‌క్వాలిఫైడ్ ఎంపిగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సోషల్‌మీడియాలో ట్రెడింగ్ అవుతోంది.

విజృంభిస్తున్న కరోనా

- 5 నెలల గరిష్టానికి రోజువారీ కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా విజంభిస్తోంది. గత కొన్ని రోజులుగా వెయ్యికి పైగా కేసులు నమోదు అవుతున్నాయి. తాజాగా 5 నెలల గరిష్టానికి రోజూవారీ కేసుల సంఖ్య పెరిగింది. గడిచిన 24 గంటల్లో 1,890 కొత్త కరోనా కేసులు నమోదువగా, ఐదుగురు మరణించినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో పేర్కొంది. ఐదు రోజుల వ్యవధిలో 43 శాతం పెరిగినట్లు వెల్లడించింది. గతేడాది అక్టోబర్ లో 2,208 కేసులు నమోదు కాగా.. సుమారుగా 149 రోజుల తర్వాత 1,890 కేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 9,433గా ఉంది. రోజువారీ పాజిటివిటీ రేటు 1.56 శాతంగా ఉండగా, వీక్లీ పాజిటివిటీ రేటు 1.29 శాతంగా ఉంది. దేశంలో కరోనా ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 4.47 కోట్లు నమోదు కాగా, మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల శాతం 0.02 శాతంగా ఉంది.

అవయవ దానానికి ఏకీకృత విధానం

- మన్ కీ బాత్‌లో మోడీ

న్యూఢిల్లీ : అవయవ దానాన్ని మరింత సులభతరం చేసేలా, ప్రజలను ఈ దిశగా ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఏకీకృత విధానాన్ని రూపొందిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. అవయవదానం చేసేందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన కోరారు. ఆదివారం నిర్వహించిన 99 వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతుండటం పైన ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2013లో 5 వేల లోపు అవయవ దానాలు చేయగా, 2022 నాటికి ఈ సంఖ్య 15 వేలకు పెరిగిందని మోడీ అన్నారు. దేశంలో అవయవ దానంపై అవగాహన పెరుగుతుండటం సంతృప్తికర విషయమన్నారు. పుట్టిన 39 రోజులకే కన్నుమూసిన తమ కుమార్తె అవయవాలను దానం చేసిన అమత్‌సర్‌కు చెందిన దంపతులను మోడీ అభినందించారు. త్రివిధ దళాలతోపాటు వివిధ రంగాల్లో నారీశక్తి చాటుతోన్న సత్తాను ప్రధాని కొనియాడారు. ఆసియాలో మొదటి మహిళా లోకో పైలట్‌గా గుర్తింపు పొందిన సురేఖ యాదవ్, ఆస్కార్ గెలుచుకున్న ది ఎలిఫెంట్ విస్పరర్స్ డాక్యుమెంటరీ నిర్మాత గునీత్‌మోంగా, దర్శకురాలు కార్తికి గోంజాల్వేస్ తదితరుల ఉదాహరణలను ప్రస్తావించారు. వచ్చే నెలలో 100వ ఎపిసోడ్ నేపథ్యంలో ప్రజలు తమ ఆలోచనలను పంచుకోవాలని కోరారు.

రాజస్థాన్‌లో 4.2 తీవ్రతతో భూకంపం..

బికనీర్ : రాజస్థాన్‌లోని బికనీర్‌లో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆదివారం తెల్లవారుజామున 2.16 నిమిషాలకు 4.2 తీవ్రతలో భూకంపం వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం 516 కిలోమీటర్ల దూరంలో ఉంది. భూ ఉపరితలం నుంచి 8 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించినట్లు ప్రకటించలేదు.

నెతన్యాహును శిక్షించండి

- కోర్టును ఆశ్రయించిన బృందం

జెరూసెలం : ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహును శిక్షించాలని ఆ దేశ సుపరిపాలన ఉద్యమ వేదిక (మూవ్‌మెంట్ ఫర్ క్వాలిటీ గవర్నమెంట్) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నెతన్యాహు అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన చట్టానికి లోబడి ఉండేలా నెతన్యాహుపై సుప్రీంకోర్టు ఒత్తిడి తీసుకునిరావాలని కోరింది. అప్పటికీ తన వైఖరి మార్చుకోకపోతే భారీ జరిమానా విధించి జైలుకు పంపాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది. ప్రధానమంత్రి చట్టానికి అతీతుడుకాదని తెలిపింది. కోర్టు, చట్టంలోని నిబంధనలను పాటించని ప్రధానమంత్రిని ఒక అరాచకవాదిగా విమర్శించింది. ఇజ్రాయిల్ న్యాయవ్యవస్థను తన గుప్పిట్లో బంధించుకునేందుకు వీలుగా సవరణలు తీసుకురావడానికి నెతన్యాహు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే అటార్నీ జనరల్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రణాళికలను నెతన్యాహు ప్రభుత్వం పక్కపెట్టింది. అయితే తాజాగా పార్లమెంట్‌లో పదవీలో ఉన్న ప్రధానిని తొలగించడం కష్టతరం చేసే విధంగా ఒక చట్టాన్ని ఆమోదించారు. ఈ విధంగా చట్టాన్ని ఆమోదించడం న్యాయవ్యవస్థతో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని సుపరిపాలన వేదిక విమర్శించింది.

అమెరికాలో జర్నలిస్ట్‌పై ఖలిస్థానీ మద్దతుదారుల దాడి

వాషింగ్టన్ : అమెరికాలోని వాషింగ్టన్‌లో భారత్‌కు చెందిన జర్నలిస్ట్‌పై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేశారు. వివరాల ప్రకారం.. ఖలిస్థాన్ వేర్పాటువాద నాయకుడు అమృత్‌పాల్ సింగ్‌కు మద్దతుగా కొందరు వ్యక్తులు వాషింగ్టన్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీ వద్ద నిరసన వ్యక్తంచేస్తున్నారు. అక్కడే పనిచేస్తున్న భారత జర్నలిస్ట్ లలిత్ కే ఝా ఆ కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లారు. ఈ తరుణంలో లలిత్‌పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడికిదిగారు. అక్కడే ఉన్న అమెరికా సీక్రెట్ సర్వీస్‌కు చెందిన సిబ్బంది అతడిని రక్షించారు. "తన విధిని నిర్వహించేందుకు సహాయపడిన సీక్రెట్ సర్వీస్ వారికి ధన్యవాదాలు. వారు కాపాడకపోయి ఉంటే నేను ఈ విషయాన్ని హాస్పిటల్‌లో ఉండి రాయాల్సి వచ్చేది" అని ట్విట్టర్ వేదికగా తెలిపాడు.

కెనడా రాయబారికి కేంద్రం సమన్లు

న్యూఢిల్లీ : ఖలిస్తానీ నిరసనలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం కేంద్రం కెనడా హై కమిషనర్‌కి సమన్లు జారీ చేసింది. మా దౌత్యవేత్తలు భద్రత కోసం కెనడా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాం, ఇలా అయితే వారు దౌత్యవిధులను నిర్వర్తించగలరని విదేశాంగశాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చీ ఓ ప్రకటనలో వెల్లడించారు. పోలీసుల సమక్షంలో ఇలాంటి శక్తులను ఎలా అనుమతిస్తారని కెనడాని ప్రశ్నించారు. వియన్నా కన్వెన్షన్ ప్రకారం ఈ దాడిలో పాల్గొన్న అందరిని అరెస్ట్ చేసి, విచారణ జరపాలని కెనడా ప్రభుత్వాన్ని కోరింది. కెనడాలోని రాయబార కార్యాలయం వెలుపల భద్రతా ఏర్పాట్లపై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

మిస్సిసిపి, అలబామాలో అత్యవసర పరిస్థితి

- అమెరికా అధ్యక్షులు బైడెన్ ప్రకటన

వాషింగ్టన్ : అమెరికాలోని మిస్సిసిపి, అలబామా రాష్ట్రాల్లో టోర్నడోలు బీభత్సం సృష్టించిన నేపథ్యంలో అధ్యక్షులు జో బైడెన్ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. మిస్సిసిపికి అత్యవసర పరిస్థితి ప్రకటించిన బైడెన్ కారోల్, హంఫ్రీస్, మన్రో, షార్కీ కౌంటీలకు ఫెడరల్ నిధులను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. టోర్నడోల బీభత్సంతో మిస్సిసిపి రాష్ట్రంలోనే 26 మంది వరకు మరణించారు. వందల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. అనేక నివాస, వాణిజ్య గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు దెబ్బతిన్నాయి. వందల సంఖ్యలో నివాసాలు దెబ్బతిన్నాయి. దీంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శనివారం ఉదయం నుంచి సహాయక కార్యక్రమాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. దెబ్బతిన్న గృహాల శిధిలాలను సిబ్బంది తొలగిస్తున్నారు. బైడెన్ అత్యవసర ప్రకటనతో తాత్కాలిక గృహాలు, గృహాల మరమ్మతులు, బీమా చేయని ఆస్తి నష్టాలను కవర్ చేసే రుణాల కోసం ఫెడరల్ నిధులను ఉపయోగించవచ్చునని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, మరోవైపు ఆదివారం తీవ్రమైన టోర్నడోలు సంభవించే అవకాశం ఉందని జాతీయ వాతావరణ కేంద్రం తాజాగా హెచ్చరించడం ఆందోళన కలిగిస్తుంది. తూర్పు లూసియానా, దక్షిణ మధ్య మిస్సిసిపి, దక్షణ మధ్య అలబామాలో భారీ గాలులు, వడగళ్లతో టోర్నడోలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. రోలింగ్ ఫోర్క్ పట్టణం శుక్రవారం రాత్రి టోర్నడో ధాటికి శిధిలాల కుప్పగా మారిన సంగతి తెలిసిందే. పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలు నాశనమయ్యాయి. నిరాశ్రయులైన ప్రజల కోసం మిస్సిసిపిలో సుమారు 10 శిబిరాలను ఏర్పాటు చేశారు.

చిన్నారి హత్య కేసులో వందేళ్లు జైలు శిక్ష

వాషింగ్టన్ : అమెరికాలోని లూసియానాలో భారత సంతతికి చెందిన చిన్నారి హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తికి అక్కడి జిల్లా కోర్టు వందేళ్ల జైలు శిక్ష విధించింది. 2021లో జరిగిన ఈ హత్య చోటుచేసుకుంది. దోషిగా తేలిన వ్యక్తి వయస్సు 35 ఏళ్లు. కేసు పూర్వపరాలు.. భారత సంతతికి చెందిన విమల్, స్నేహల్ పటేల్ దంపతులకు ఇద్దరు సంతానం. వారిలో ఒకరు మియా పటేల్. వీరికి మాంక్ హౌజ్ డ్రైవ్‌లో సూపర్8 మోటెల్ పేరుతో ఒక హోటల్ ఉంది. ఆ హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వీరి నివాసం. 2021 మార్చి నెలలో ఒక రోజు ష్రేవెపోర్ట్‌కు చెందిన జోసేఫ్ లీ స్మిత్ అనే వ్యక్తి హోటల్ పార్కింగ్ ఏరియాలో మరో వ్యక్తితో గొడవకు దిగి కాల్పులు జరిపాడు. తూటా ఆ వ్యక్తికి తగలకుండా హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆడుకుంటున్న విమల్, స్నేహల్ బిడ్డ మియా పటేల్ తలకు తగిలింది. తీవ్ర గాయలతో మృతి చెందింది.

ఈజిప్టు ఆలయాల్లో వేలాది పశువుల పుర్రెలు

కైరో : ఈజిప్టులోని ఆలయాల శిథిలాలకు సమీపంలో పురావస్తు శాస్త్రవేత్తలు భారీ సంఖ్యలో పశువుల పుర్రెలు గుర్తించారు. ఫారో రామ్‌సేస్ ఆలయంలో రెండు వేలకు పైగా మమ్మీ చేసి భద్రపర్చిన గొర్రె తలలను గుర్తించినట్లు ఈజిప్టు పర్యాటక, పురాతన వస్తువుల మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. కుక్కలు, మేకలు, ఆవులు, గజెల్స్, ముంగిసల మమ్మీలను కూడా న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి వెళ్లిన అమెరికా పురావస్తు శాస్త్రజ్ఞుల బృందం అబిడోస్ వద్ద వెలికితీసింది. అబిడోస్.. దక్షిణ ఈజిప్టులో ఆలయాలు, సమాధులకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం. అమెరికన్ మిషన్ అధిపతి సమేహ్ ఇస్కందర్ మాట్లాడుతూ.. రామ్‌సేస్ మరణించిన 1,000 సంవత్సరాల తర్వాత జరుపుకునే ఆరాధనను సూచిస్తూ 'అర్పణలు'గా పశువులను బలి ఇచ్చి ఉండవచ్చునని తెలిపారు. క్రీ.పూ 1304 నుంచి 1237 వరకు దాదాపు ఏడు దశాబ్దాల పాటు రామ్‌సెస్ ఈజిప్టును పాలించాడు. ఈ ఆవిష్కరణలు 2374-2140 బిసి మధ్య, టోలెమిక్ కాలం 323 నుంచి 30 బిసి వరకు రామ్‌సెస్ ఆలయం గురించి, అక్కడ జరిగిన కార్యకలాపాల గురించి మరింత తెలుసుకోవడానికి సహాయపడతాయని ఈజిప్ట్‌లోని పురాతన వస్తువుల సుప్రీం కౌన్సిల్ అధిపతి మోస్తఫా వాజిరి చెప్పారు.

నిరంకుశ సర్కార్‌ను నిలదీద్దాం

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా రాహుల్‌కు అతని తల్లి ఎవరో తెలియదంటూ వ్యాఖ్యానించారు. మీరు నా కుటుంబాన్ని ప్రతిరోజూ అవమానిస్తూనే ఉన్నారు. అయినా మీలో ఏ ఒక్కరిపైనా కేసు నమోదు కాలేదు. ఎవరినీ జైలుకు పంపలేదు. సభ్యత్వాన్ని రద్దు చేయలేదు' అని ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రతిష్ఠాత్మక హార్వార్డ్, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించి వచ్చారు..అలాంటి వ్యక్తిని బిజెపి వాళ్లు 'పప్పు' అంటూ ఎగతాళి చేశారంటూ ఆమె వాపోయారు. సామాన్య ప్రజల సమస్యలపై అవగాహన కలిగిన నిజాయితీ పరుడనే విషయాన్ని గ్రహించిన తర్వాత బిజెపి వ్యక్తిగతం లక్ష్యంగా చేసుకుందని విమర్శించారు. సైద్ధాంతిక విభేదాలు ఉండవచ్చు కానీ ఒకరినొకరు ద్వేషించుకునేంత విద్వేషం భారతీయులకు ఉండదని ప్రియాంక గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు బిజెపి భయపడుతోందని, అందుకే ఆయనను వేధిస్తోందని విమర్శించారు. ఇటువంటి అహంకారపూరిత ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నేతలు పి చిదంబరం, సల్మాన్ ఖుర్షీద్, అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, పవన్ కుమార్ బన్సల్, జైరాం రమేష్, ప్రతిభా వీరభద్ర సింగ్, జెడి శీలం, కుమారి సెల్జా తదితరులు పాల్గొన్నారు.

అనుమతి నిరాకరణ..

రాజ్‌ఘాట్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయనే కారణంగా అనుమతి ఇవ్వడం లేదని ఆ పార్టీ కార్యాలయానికి లేఖ రాశారు. రాజ్‌ఘాట్ ప్రాంతంలో సెక్షన్ 144 విధించినట్టు వెల్లడించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అయితే పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్షను చేపట్టింది. తొలుత ఖర్గే, ప్రియాంకతో పాటు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, ప్రమోద్ తివారి, రాజీవ్ శుక్లా, అధీర్ రంజన్ చౌదరి తదితరులు మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం 'సంకల్ప సత్యాగ్రహ' యాత్రలో పాల్గొన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, జిల్లా కేంద్రాల్లో రాహుల్ అనర్హత వేటుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 10 గంటలకే ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శనలు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. గుజరాత్, కర్ణాటక వంటి బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ నేతలను పెద్ద సంఖ్యలో అరెస్టు చేశారు.

స్మార్ట్ దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

వేధింపులకు గురిచేశారు. దీనిపై ప్రజలు, వామపక్షాలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించడంతో వెనక్కు తగ్గి మళ్లీ ఇప్పుడు మొదలు పెట్టింది. ఇక నుంచి అధికారులు తనిఖీ చేయాల్సిన, బిల్లు చెల్లించాలని వినియోగదారులపై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉండదు. అంతా ప్రిపెయిడ్ మీటర్‌తో స్మార్ట్‌గా వినియోగదారుల జేబులకు డిస్కంలు చిల్లులు పెడుతూ ఉంటాయి. ప్రిపెయిడ్ మీటర్లు బిగిస్తే ప్రస్తుతం వినియోగిస్తున్న సెల్‌కు రీచార్జ్ చేసుకున్నట్లు కరెంట్‌కు కూడా రీచార్జ్ చేసుకోవాల్సిందే. ఇప్పుడు ప్రిపెయిడ్ మీటర్లు తీసుకురావడం వల్ల కూడా అదనపు లోడ్, ఇతర పేర్లతో వినియోగదారుల నుంచి భారీ స్థాయిలో వసూలు చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇక విద్యుత్ మీటర్లకు చేయించుకున్న రీచార్జ్ ఎప్పుడు అయిపోతుందో తెలియక ప్రజలు గందరగోళంలో పడే ప్రమాదం ఉంది.

MOTILAL OSWAL HOME LOANS

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN Number :- U65923MH2013PLC248741
కార్పొరేట్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమతుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. Email : hfquery@motilaloaswal.com.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 59-13-2/1, గాయత్రి నగర్, ఘంటశాలవారి వీధి, పాలిటెక్నిక్ పోస్టు, విజయవాడ-520008, ఆం.ప్ర.
సంప్రదించు నం.: బొప్పూరి నాగరాజు-7304997399.

ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు & హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, ఏవైతే, మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేరుగలది) యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినవి, ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు & హామీదారుల నుండి **మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిని రియలైజ్‌చేయు తేదీ వరకు ఇందు దిగువ పేర్కొన్న బకాయిలు మరియు దానిపై తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలను రికవరీచేయుట కొరకు, ఇందు దిగువ పేర్కొన్న తేదీ & సమయంన **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది ఇందు దిగువ కూడా పేర్కొనబడినవి:

రుణగ్రహీతలు/ హామీదారులు/ రుణ ఖాతా	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తాలు	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ధరావత్తు & ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	ఇ-వేలం తేదీ & సమయం
LAN: **LXVIJ00417-180056215** బ్రాంచి: **విజయవాడ,** రుణగ్రహీత: **రాధ రామారావు వరికూటి,** సహ-రుణగ్రహీత: **నాగు రామారావు వరికూటి**	**25.05.2021, రూ.21,76,195/-** (రూపాయలు ఇరువై ఒక లక్షల డెబ్బై ఆరు వేల నూటా తొంబై ఐదు మాత్రమే)	ఫ్లాట్ నం.-ఎఫ్ఎఫ్-2, మొదటి అంతస్తు, విజయ్ దుర్గ రెసిడెన్సీ, ఆర్.ఎస్.నం. 117/2ఎ, 117/3ఎ, నిడమనూరు గ్రామ పంచాయతి, విజయవాడ రూరల్, కృష్ణా, ఆం.ప్ర.-521104.	**రిజర్వు ధర: రూ.17,00,000/-** (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే) **ధరావత్తు: రూ.1,70,000/-** (రూపాయలు ఒక లక్ష డెబ్బై వేలు మాత్రమే) **ధరావత్తు డిపాజిట్‌కు చివరి తేదీ:** 25.04.2023.	తేదీ: **26.04.2023** సమయం: 12:00గం.లు నుండి 12:30గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

ఇ-వేలం యొక్క నియమ & నిబంధనలు:

1. వేలం అనునది బిడ్ పత్రం యొక్క తదుపరి నియమాలు & నిబంధనల ప్రకారం మరియు దానిలో ప్రవేశపెట్టిన విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డరుదారులు బిడ్ పత్రాలు, ఇ-వేలంలో పెట్టబడు సెక్యూర్డ్ అసెట్ వివరాలు మరియు బిడ్‌ఫారం ఏదైతే ఆన్‌లైన్ దాఖలుచేయబడునో అట్టిదాని కొరకు బిడ్డరుదారులు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) యొక్క వెబ్‌సైట్. www.motilaloswalhfl.com మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్:https://auctions.inventon.in ద్వారా ముందుకుసాగవలసిందిగా కోరబడుచున్నది.
2. ఆసక్తిగల కొనుగోలుదారులు/ బిడ్డరుదారులందరు, వారి పేరును పై పేర్కొన్న వెబ్‌పోర్టల్. https://auctionsinventoninలో నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది మరియు పై సదరు తేదీ & సమయంన ఇ-వేలం లో పాల్గొనుటకు వారే స్వంతంగా ఉచితంగా వారి యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను జెనరేట్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.
3. ఏవేని సందేహాలు, ఆస్తి యొక్క సమాచారం & ఇనిస్పెక్షన్, సపోర్టు, విధానం & ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: **క్లైయింట్ సర్వీస్ డెలివరీ (సిఎస్‌డి) డిపార్టుమెంట్ ఆఫ్ అవర్ సెల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఇన్వెన్షన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెలి నం.+91 9029086321- & ఇ-మెయిల్ ఐడి:** care@inventon.net/manoj.das@inventon.netor **లేదా అధీకృత అధికారి, సంప్రదించాల్సిన నం. బొప్పూరి నాగరాజు-7304997399.**
4. అధీకృత అధికారికి తెలిసినంత మరియు సమాచారం ఉన్నంత వరకు, అందు ఆస్తుల్లో రుణభారాలు లేవు. అయితే ఆసక్తిగల బిడ్డరుదారులు -వేలంకు పెట్టబడు ఆస్తుల టైటిల్, రుణభారాలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను మరియు వారి బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తికి సంబంధించి క్లైయింలు/ హక్కులు/బకాయిలు/అఫెక్టింగ్‌ను విచారణ జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన ఎంఒహెచ్ఎఫ్ఎల్ యొక్క ఏవేని కమిట్‌మెంట్ ఇవ్వదు లేదా ఏవేని ప్రాతినిధ్యం వహించదు. ఆస్తిని ఎంఒహెచ్ఎఫ్ఎల్‌కు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలతో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిలు కొరకు బాధ్యత వహించరు.
5. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల కొనుగోలుదారు/ బిడ్డరుదారులు దిగువ విధంగా పేర్కొన్న ఖాతా వివరాలకు **ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి** విధానం ద్వారా "మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపేనా పై పేర్కొన్నట్లుగా సెక్యూర్డ్ అసెట్ యొక్క వడ్డీ లేని ధరావత్తు (ఇఎండి) చెల్లింపు వివరాలు వెబుపోర్టలు (https://auctions.inventon.in)లో దాఖలు/అపులోడు చేయవలెను: **బ్యాంకు పేరు: హెచుడిఎఫుసి బ్యాంకు, బ్రాంచి: లోయరు ప్యారెలు ముంబయి, బ్యాంకు ఖాతా నం. 00600340073530, ఐఎఫుఎసుసి కోడు: హెచుడిఎఫుసి0000060** పేరున డిమాండు డ్రాఫ్టు రూపేనా కాని, పాను కార్డు, ఆధారు కార్డు, నివాస చిరునామా రుజువు, కంపెనీ విషయంలో బోర్డు రిసొల్యూషన్ను మరియు చిరునామా రుజువులను స్వంత ధ్రువీకరణ కాపీతోపాటు **25.04.2023న సా॥ 04:00గం.లకు** ముందు **ఆరుటిజిఎసు/ఎనుఇఎఫుటి** రూపేనా కాని దాఖలుచేయవలెను.
6. ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. గెలుపొందిన కొనుగోలుదారు/బిడ్డరుదారు ఇ-వేలం పూర్తిచేయుట నుండి 24:00గం.లలోగా ఇందు పై పేర్కొన్న ఖాతాకు ఆరుటిజిఎసు/ఎనుఇఎఫుటి విధానం రూపేనా అతని/ఆమె/వారి ఆఫరులో 25%ను డిపాజిటుచేయవలెను, విఫలం చెందిన ఏదైతే సదరు గెలుపొందిన బిడ్డరు యొక్క ధరావత్తు జప్తుచేయబడుతుంది.
7. ఇ-వేలంలో సఫలం కాని ఇతర బిడ్డరుదారులందరి ధరావత్తు ఇ-వేలం ముగిసిన 72 పని గంటల్లో ఎంఒహెచ్ఎఫ్ఎల్ ద్వారా తిరిగి ఇచ్చివేయబడుతుంది. ధరావత్తుకు ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు.
8. పరిగణించిన కొన్న ధరలో మిగతా మొత్తాలను అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా సదరు సెక్యూర్డ్ అసెట్ యొక్క 'అమ్మకం ఆమోదం" తేదీ నుండి పదిహేను (15వ) రోజున లేదా ముందుగా లేదా అధీకృత అధికారి అతని/ఆమె అభిప్రాయం మేరకు పొడిగించిన అట్టి కాలంలోగా గెలుపొందిన బిడ్డరుదారు చెల్లించవలసి ఉంటుంది. విఫలం చెందిన విషయంలో అట్టి డిపాజిట్‌చేసిన అన్ని మొత్తాలు జప్తుచేయబడుతుంది.
9. స్థిరాస్తి పరిశీలించు తేది **01.04.2023న ఉ॥ 11.30గం.ల నుండి సా॥ 04.00గం.ల మధ్య.**
10. ఇ-వేలం యొక్క ఏవేని స్థితిలో, అధీకృత అధికారి ఏదేని ముందస్తు నోటీసు ఇవ్వకుండానే మరియు ఏ కారణం చూపకుండానే ఇ-వేలంను ఆమోదించు/తిరస్కరించు/ ఆధునీకరించు/రద్దుచేయు బిడ్/ఆఫర్‌ను వాయిదా వేయు అధికారాలు కలిగియుంటారు. ఏదేని బిడ్ తిరస్కరించబడిన విషయంలో, అధీకృత అధికారి ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తి అమ్మకం కొరకు ఏవేని రెండెర్డ్ లేదా నెగోషియబుల్ లేదా ఆసక్తిగల బిడ్డరుదారులు లేదా ఇతర పార్టీల మధ్య నెగోషియేషన్ జరుపవచ్చును.
11. గెలుపొందిన కొనుగోలుదారు/ బిడ్డరుదారు వర్తించు చట్టం ప్రకారం అతని/ఆమె పేరున ఆస్తి కన్వెయెడ్/డెలివర్డ్ పొందుటకు గాను ఏదేని చట్టబద్ధ బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొ॥నవి చెల్లించుటకు భరించవలసి ఉంటుంది.
12. అధీకృత అధికారి నిర్ణయం ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది.
13. రుణగ్రహీతలు/హామీదారులు బకాయిలు చెల్లించుటకు, పై పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద ఈ అమ్మకపు నోటీసును వారికి నోటీసుగా కూడా భావించగలరు.
14. రుణగ్రహీతలు/ హామీదారులుకు వేలం తేదీకి ముందు పై పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించుటకు **ది షార్ఫసీ యాక్ట్, 2002 క్రింద 30 రోజుల అమ్మకపు ప్రకటన** ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, స్థిరాస్తి వేలం వేయబడుతుంది మరియు మిగతా మొత్తాలు ఏవేని ఉంటే వడ్డీ & ఖర్చులతోసహా రికవరీచేయబడుతుంది. ఒకవేళ రుణగ్రహీత ఎంఒహెచ్ఎఫ్ఎల్‌కు బకాయి మొత్తాలును అమ్మకం తేదీకి ముందు పూర్తిగా చెల్లించవలెను, వేలం నిలిపివేయబడుతుంది.
15. రుణం ముగింపు సమయంలో పూర్తి రుణ మొత్తం, అన్ని ఇతర చార్జీలు లెక్కించబడుతాయి.
16. పై పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఏవేని బకాయిలు పెండింగులో ఉన్నచో దానికి ఎంఒహెచ్ఎఫ్ఎల్ బాధ్యులుకారు. ఆస్తిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రియించబడుతుంది.
17. సమయానుసారం సవరించినట్లుగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు & నిబంధనల ప్రాతిపదికన అమ్మకం జరుపబడుతుంది. సేల్ రిజిస్టర్డ్ పొందుట గెలుపొందినదే పూర్తి బాధ్యత ఉంటుంది. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, ట్రాన్స్‌ఫర్ చార్జీలు మరియు ఏవేని ఇతర వ్యయాలు మరియు చార్జీలుకు సంబంధించిన వ్యయాలను గెలుపొందిన బిడ్డరుదారు/ కొనుగోలుదారు మాత్రమే భరించవలసి ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఎంఒహెచ్ఎఫ్ఎల్‌కు అభ్యర్థన లేఖ ఇస్తూ కొనుగోలుదారు త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను లేదా జాప్యాల కారణం పేర్కొనవలెను.
18. ఇ-వేలం/అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనుటకు ఆసక్తిగల బిడ్డరుదారు/ఆఫర్‌దారులును మాత్రమే అనుమతించబడుదురు ఆలా కాకుండా అనుమతితో అధీకృత ప్రతినిధి ఎవరినైనా అనుమతించుట జరుగుతుంది. అట్టి అధీకృత లేఖను బిడ్ పత్రంతోపాటు దాఖలుచేయబడుతుంది.
19. **ప్రత్యేక సూచనలు:** ప్రి-స్పెసిఫైడ్ తేదీన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ ఇన్వెన్షన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేత ఇ-వేలం నిర్వహించబడుతుంది, ఏదైతే, బిడ్డరుదారులు రిజర్వు ధరకు పైబడి వారి చాయిస్ ప్రకారం వారి బిడ్‌ను వారి స్వంత ఇల్లు/ఆఫీసులు/ప్రదేశాల నుండి కోట్‌చేయవచ్చును. దానికి కావలసిన ఇంటర్‌నెట్ కనెక్షన్ మరియు ఇతర పారాఫెరమల్లు అవసరాలును బిడ్డరుదారు స్వంతంగా ఏర్పాట్లుచేసుకోవలెను. ఇంటర్‌నెట్ కనెక్టివిటీ విఫలం చెందిన (ఏ కారణం చేతనైనా) వారిదే పూర్తి బాధ్యత ఉంటుంది మరియు ఎంఒహెచ్ఎఫ్ఎల్ కాని బాధ్యులు కారు. వర్డ్-ఆఫ్ కంటిజెంట్ సిచివేషన్ నేపథ్యంలో కాని ఇన్వంట్‌ఆన్‌కు బాధ్యులు కారు వారే ఇ-వేలం విజయవంతంగా నిర్వహించుకొనుటకు వారి స్వంత ఏర్పాట్లుచేసుకోవలెను. అయితే, ఏవేని అట్టి సంక్లిష్ట పరిస్థితులు తలెత్తకుండా చివరి నిమిషం వరకు వేచిచూడకుండా, ఆలస్యం కాకుండా వెంటనే వారి బిడ్‌ను కోట్‌చేయవలసిందిగా కోరబడుచున్నది.
20. దానిని మా పోర్టల్-https://motilaloswalhf.com/eauction-pdf లో ప్రచురించుట జరిగింది.

గమనిక: సెక్యూర్డ్ క్రెడిటర్ స్పీడ్ పోస్టు/ రిజిస్టర్డు పోస్టు ద్వారా రుణగ్రహీతలు/ హామీదారులు/తాకట్టుదారులందరికీ అమ్మకపు ప్రకటన జారీచేయుటకు ముందుకుసాగుతున్నారు. దానిని ఏదేని పార్టీల వారు స్వీకరించని విషయంలో, ఈ ప్రచురిస్తున్న అమ్మకపు ప్రకటనను వారికి చేరుతున్నట్లు ఇట్టి విధానంలో పర్యావసానంగా భావించవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది: 27.03.2023
అనువాదంలో ఏవేని తప్పులు కలిగియున్న, తదుపరి ఆంగ్ల వర్షన్‌ను పరిగణలోకి తీసుకోబడుతుంది.

సం/-
అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీకోసం

ఐస్ క్యూబ్ ఇంట్లో తయారుచేసుకునేటప్పుడు నీళ్లను కాచి వడపోసుకోవాలి. అలా చేస్తే మలినాలు తొలగి క్యూబ్స్ క్రిస్టల్ క్లియర్‌గా వస్తాయి.

జీవన సౌరభం

గెలవడంలో ఓడిపోవొచ్చు కానీ..
ప్రయత్నంలో ఓడిపోకూడదు..

నేటి బాలలు

తేనెల తేటల మాటలు
క్రమ శిక్షణ బాటలు
కీర్తి కిరీటపు కోటలు
వారే.. వారే.. నేటి బాలలు

కోయిల రాగాల గొంతులు
విరిసే పూల చామంతులు
మురిసే నవ్వుల పూ బంతులు
వారే.. వారే.. నేటి బాలలు

దివిలో వెలిగే చుక్కలు
భువిపై పెరిగే మొక్కలు
భావి భారత దృక్కులు
వారే.. వారే.. నేటి బాలలు

బడిలో ఒదిగే గువ్వలు
సిరి సిరినాదపు మువ్వలు
ఆకాశాన తారా జువ్వలు
వారే.. వారే... నేటి బాలలు

అమ్మ చేతి బువ్వలు
సాగర తీరపు గవ్వలు
చెరగని బోసి నవ్వులు
వారే. .వారే.. నేటి బాలలు

కయ్యూరు బాలసుబ్రమణ్యం
77802 77240

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

- ఎస్. సాయి
సరస్వతి శిశు మందిర్ స్కూలు,
సత్తెనపల్లి,
పల్నాడు జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చీరకట్టు.. కుస్తీపట్టు..

'మీలో దాగున్న ప్రతిభను కనుగొనేందుకు నిరంతరం ప్రయత్నించండి' అంటున్న తమిళనాడుకు చెందిన 56 ఏళ్ల సోమసుందరి మనోహరన్ గతేడాది అక్టోబరులో రాయ్‌పేట్‌లో నిర్వహించిన మహిళా కుస్తీపోటీల్లో పాల్గొని 210 కేజీల బరువు ఎత్తి మొదటి బహుమతి అందుకున్నారు. సాధారణంగా జిమ్ సూట్ ధరించి పాల్గొనే ఈ పోటీల్లో సోమసుందరి చీర కట్టుకుని పాల్గొనడం చూపరులను కట్టిపడేసింది. అయితే 'కుస్తీపోటీల్లో పాల్గొనేందుకే నేను వర్కౌట్స్ చేయడం ప్రారంభించలేదు' అంటున్న ఆమె తన జిమ్ ప్రయాణాన్ని ఇలా వివరిస్తున్నారు.

'ఆరేళ్ల క్రితం వెన్ను నొప్పితో బాగా ఇబ్బంది పడ్డాను. ఆపరేషను చేయాలని వైద్యులు సూచించారు. అయితే మా అబ్బాయి కార్తికేయన్ సొంతంగా ఓ జిమ్ నిర్వహిస్తున్నాడు. వ్యాయామం చేస్తూ వైద్యం తీసుకోమని సలహా ఇచ్చాడు. అలా నేను జిమ్‌లోకి అడుగుపెట్టాను. మా సొంత జిమ్ కావడం వల్ల దుస్తుల విషయంలో ఆంక్షలు లేవు. దీంతో నేను సాధారణంగా ధరించే చీరకట్టుతోనే చిన్న చిన్న వ్యాయామాలు చేసేదాన్ని. క్రమంగా నా వెన్ను నొప్పి తగ్గింది. అయితే నొప్పి తగ్గినా జిమ్‌కు వెళ్లడం ఆపలేదు. ఈసారి కొంచెం పెద్ద పెద్ద బరువులు ఎత్తడం ప్రారంభించాను. వందల కేజీల బరువును అమాంతం ఎత్తడం.. కిందికి దింపడం ఈ వయసులో అంత సాధారణ విషయం కాదు. అయినా ప్రయత్నించాను. నా వయసువారు.. నా కంటే పెద్ద వారు కూడా ఈత, పరుగుపందెం, నడక వంటి వివిధ ఆటలపోటీల్లో పాల్గొనడం నాకు తెలుసు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని ప్రతి రోజూ క్రమం తప్పకుండా



వర్కౌట్స్ చేస్తూ ఉండేదాన్ని' అంటున్న సోమసుందరి 'ఆ తరువాత పలు కుస్తీపోటీల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నా దుస్తులపై ఉన్న నిబంధనల కారణంగా అనుమతి లభించలేదు. అక్టోబరులో జరిగిన కార్యక్రమంలో మాత్రం దుస్తులపై పరిమితులు లేకపోవడంతో అందులో పాల్గొనే అవకాశం వచ్చింది. ఆ అవకాశం రావడంతో నాకు చాలా సంతోషమేసింది. ఇప్పుడు నేనేంటో నిరూపించుకున్నాను. ప్రయత్నిస్తే అసాధ్యమైనదేదీ ఉండదని మరోసారి రుజువుచేశాను' అంటున్నారు.

అత్తాకోడళ్లు కలిసి..

సోమసుందరి జిమ్ ప్రయాణం చూసిన ఆమె కోడలు మనిమోఝి ... తాను కూడా అత్తతో కలసి వర్కౌట్స్ చేస్తోంది. 'ఈ వయస్సులో మా అత్త చేసే వర్కౌట్స్ నన్ను బాగా ఆకర్షించాయి. నేనెప్పుడూ చిన్నపాటి వ్యాయామం కూడా చేయలేదు. పెళ్లయిన తరువాత నా భర్త కార్తికేయన్ ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు. కాని మా అత్త జిమ్‌కు వెళ్లినప్పటి నుండి ఆమెలో దాగున్న ప్రతిభ నన్ను ఆశ్చర్యపర్చింది. అందుకే నేను కూడా జిమ్‌లో వ్యాయామాలు చేస్తున్నాను. అత్తాకోడళ్లం కలిసి వర్కౌట్స్ చేస్తుంటే మా జిమ్‌కి వచ్చే సభ్యులు అలా చూస్తుండిపోతారు' అంటూ అత్తగారు తనకి ఎంత ప్రోత్సాహమిచ్చారో చెబుతున్నారు మనిమోఝి.

నేర్చుకోవాలన్న తపన, పట్టుదల ఉంటే వయసు అడ్డంకి కాదని ఎన్నోసార్లు.. ఎంతోమంది నిరూపించారు. ఇప్పుడు ఆ జాబితాలో సోమసుందరి కూడా చేరారు. చీరకట్టులో ఆమె చేస్తున్న వర్కౌట్స్ వీడియోను ఇన్‌స్టాలో లక్షల మంది అనుసరిస్తున్నారు.

దూరం దరి చేరకుండా ..

భార్యాభర్తల మధ్య సంబంధం ప్రేమ, అవగాహనతో ముడిపడి ఉంటుంది. కొన్నిసార్లు భాగస్వామి అనుచిత ప్రవర్తన, అపార్థాలు ఇద్దరి మనసుల్లో ద్వేషం పుట్టడానికి దారితీస్తుంది. దాంతో ఇద్దరి మధ్య దూరం పెరిగి రోజులు తరబడి మాట్లాడు కోకపోవడం, ఒకరిపట్ల మరొకరు అమర్యాదగా ప్రవర్తించడం జరుగుతుంది. ఇటువంటి వాతావరణం ఇద్దరి మానసిక ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు అంటున్నారు.

రెండు విభిన్న కుటుంబాలకు చెందిన ఇద్దరి వ్యక్తులు ఒకేలా ఆలోచించడం అనేది కష్టం. కాని భార్యభర్తలు మాత్రం ఒకరని మరొకరు నిత్యం అవగాహన చేసుకుంటూనే ఉండాలి. అప్పుడే గొడవలకు పెద్దగా తావు ఉండదు. భాగస్వామి ప్రవర్తన ఇబ్బందికరంగా ఉన్నప్పుడు సమయం చూసి నిదానంగా చెప్పాలి. ఇద్దరి మధ్య జరిగిన విషయాలను ఇతరుల ముందు కించపరుస్తూ, అవమానంగా మాట్లాడకూడదు. అది గొడవను మరింత పెంచే ప్రమాదం ఉంది. ఇద్దరి మధ్య నిత్యం గొడవలు జరగడం లేదా దూరం పెరిగినట్లు అనిపించినా వెంటనే కలిసి దూర ప్రయాణాలు చేయాలి. అప్పుడే ఇద్దరి మధ్య దూరం తగ్గుతుందంటున్నారు నిపుణులు.

ఒకే ఇంట్లో ఉంటున్నా కూడా కొందరు ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తుంటారు. భాగస్వామి మాట్లాడుతున్నప్పుడు ఫోన్లు, ల్యాప్‌ట్యాప్ చూస్తూ ఉండటం, పక్కకు చూస్తూ సమాధానం చెప్పడం చేస్తూ ఉంటారు. ఇది ఎదుటివారికి చికాకు తెప్పిస్తుంది. ప్రేమ తగ్గి అసహనం, అసంతృప్తి చోటుచేసుకుంటాయి. ఇవే ఇద్దరి మధ్య ప్రేమ తగ్గటానికి కారణమవుతాయి. అందుకే రోజులో వీలైనంత ఎక్కువ సమయం భాగస్వామితో మాట్లాడాలి. ఒకరి ఇష్టాయిష్టాలను, అభిప్రాయాలను పంచుకోవాలి. ఏదైనా విషయాన్ని చర్చించడం, విశ్లేషిస్తూ ఉంటే బంధం దగ్గరవుతుంది.

ఇద్దరూ కలిసి ఇంటి పనులు, బయట బాధ్యతలు పంచుకోవడం చేయాలి. అప్పుడు ఒకరి కోసం మరొకరు సమయం కేటాయిస్తున్నారని అర్థమవుతుంది. పని ఒత్తిడీ తగ్గుతుంది. ఇంట్లో ప్రశాంతమైన చోటుచేసుకుంటుంది. చాలామంది పిల్లలు, బంధువులు ఉన్నారని భాగస్వామిని పట్టించుకోకపోవడం, మాట్లాడకుండా ఉండటం చేస్తూ ఉంటారు. ఇది సరైంది కాదు. ఒకరితో మరొకరు మెసులుకునే తీరు స్పష్టంగా ఉండాలి.

ఒకరు ఆవేశంలో ఒక మాట జారినా, పొరపాటు జరిగినా మరొకరు దూరంగా వెళ్లిపోకూడదు. ఏ విషయంలో అంత సంఘర్షణకు గురి అవుతున్నారో లోతుగా గ్రహించాలి. అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. రోజులు తరబడి ఇదే విషయాన్ని సాగదీయకుండా– మాట్లాడుకునే ప్రయత్నం చేయాలి.

ఎప్పుడూ ఒకరే సర్దుకుపోతూ ఉంటే కొంత కాలానికి భాగస్వామిపై విసుగు వస్తుంది. అసలు గొడవ ఎవరి వల్ల? ఎందుకు వచ్చిందో విశ్లేషించుకుంటే పొరపాటు ఎవరిదో తెలుస్తుంది. వారే తెలుసుకుని, సర్దుకుపోతే సరి. క్రమంగా దూరం తగ్గించే ప్రయత్నాలు ఇద్దరూ చేస్తే సమస్యలు రావు.

సిద్ధమవుతున్న వేసవి వినోదం

వేసవి అంటే పిల్లలకే కాదు..పెద్దలకూ సరదానే. సెలవుల్లో విహారం, వినోదం ఇంటిల్లిపాదీ చవి చూడటానికి వీలవుతుంది. అందుకే ప్రేక్షకులను వినోదపరిచేందుకు చిత్ర పరిశ్రమ కూడా వేసవిలో చాలా సినిమాలు విడుదల చేసేందుకు సిద్ధమైంది.

ఈ ఏడాది సమ్మర్ సీజన్‌లో నాని 'దసరా' మూవీతో స్టార్ట్ అవుతోంది. మార్చి 30న చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే మేకర్స్ ప్రమోషన్స్ పనులు మొదలుపెట్టారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో హీరో నాని ఊరమాస్ పాత్రలో కనిపించనున్నారు. సింగరేణి సమీపాన ఉండే వీర్లపల్లి గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథను అల్లుకున్నారు దర్శకుడు. నానికి తొలి పాన్ ఇండియా చిత్రంకావడంతో ఈ చిత్రంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కీర్తి సురేశ్ కూడా కథానాయికగా డీగ్లామర్ రోల్లో నటించింది. ఇక దసరా తర్వాత ఏప్రిల్‌లో వరసగా చిన్న, పెద్ద బడ్జెట్, పాన్ ఇండియా సినిమాలు విడుదల కాబోతున్నాయి.

ఏప్రిల్ 7న మాస్ మహారాజ రవితేజ నటించిన 'రావణాసుర' విడుదలవుతుంది. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హైవోల్టేజ్ యాక్షన్ సినిమాగా తెరకెక్కించారు. టైటిల్‌కు తగ్గట్టుగా పది తలల రావణుడిలాగే.. రవితేజలో డిఫరెంట్ షేడ్స్‌ను టీజర్‌లో చూపించారు. ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నాగర్కర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇక అదే రోజు తేజ దర్శకత్వంలో దగ్గుబాటి హీరో అభిరామ్ డెబ్యూ మూవీ 'అహింస' కూడా విడుదల కానుంది. యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా చిత్రం తెరకెక్కించారు. తేజ, ఆర్పీ పట్నాయక్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకులు కొంత ఆసక్తి కనబరుస్తున్నారు. యువ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన 'మీటర్' కూడా అదే రోజు విడుదలకు రెడీగా ఉంది. ఈ సినిమాతో రమేశ్ కడూరి దర్శకుడిగా పరిచయ మవుతున్నాడు. కోలీవుడ్ భామ అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై కమర్షియల్ చిత్రంగా నిర్మించారు.

పాన్ ఇండియా మూవీగా సమంత లీడ్ రోల్‌లో తెరకెక్కిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా పౌరాణిక నేపథ్యంలో వస్తోంది. ఈ సినిమా ఎప్పుడో షూటింగ్ పూర్తి చేసుకుంది. కాని కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఏప్రిల్ 14న విడుదల అవుతుంది. ఇదే రోజు తమిళ డబ్బింగ్ మూవీస్ రుద్రుడు, బిచ్చగాడు 2 కూడా రానున్నాయి.

ఈ సినిమాల తర్వాత కార్తీక్ దండు దర్శకత్వంలో సాయిధరమ్ తేజ్ హీరోగా తెరకెక్కిన 'విరూపాక్ష' ఏప్రిల్ 21న రిలీజ్ కానుంది. మేకర్స్ విడుదల చేసిన మూవీ టీజర్ ప్రేక్షకుల అంచనాలను పెంచేసింది. మరి ఇదే రోజు బెల్లంకొండ గణేష్ హీరోగా నటించిన 'నేను స్టూడెంట్ సార్' చిత్రం కూడా విడుదల అవుతుంది. రక్షి ఉప్పలపాటి దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కించారు. అలాగే ఏప్రిల్ 28 అఖిల్ 'ఏజెంట్', మణిరత్నం పొన్నియిన్ సెల్వన్ 2 విడుదల కానున్నాయి. ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా మూవీస్‌గా ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి.

మే 5న హీరో గోపిచంద్ రామబాణం, నరేష్ నటిస్తున్న 'ఉగ్రం' విడుదల అవుతున్నాయి. 12న నాగ చైతన్య 'కస్టడీ', తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హనుమాన్', హీరో సంతోష్ శోభన్ 'అన్నీ మంచి శకునములే' విడుదలకి సిద్ధంగా వున్నాయి. 19న అనుష్క, నవీన్ పోలిశెట్టి 'మిస్ శెట్టి అండ్ మిస్టర్ పోలిశెట్టి', బెదురులంక విడుదల అవుతున్నాయి.

సంక్రాంతికి మాత్రమే పెద్ద హీరోల సినిమాలు విడుదలయ్యాయి. కానీ సమ్మర్‌లో అగ్రహీరోల సినిమాలు లేకపోవటం సినీ ప్రేక్షకులకు, అభిమానులకు అసంతృప్తి ఉంటుంది. మరి ఈ చిన్న హీరోల సినిమాలు ప్రేక్షకులను ఏ మేరకు ఎంటర్టైన్ చేస్తాయో, ఏ స్థాయిలో విజయం అవుతాయో చూడాలి.

నిఖత్ బంగారం

- మేరీకోమ్ తర్వాత రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా రికార్డు
- ఫైనల్లో వియత్నాం బాక్సర్‌పై నిఖత్ పసిడి పంచ్
- లవ్లీనా బొర్గొహైన్‌కు తొలి వరల్డ్ ఛాంపియన్‌షిప్ స్వర్ణం
- ఐబిఎ ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ : తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ పంచ్ పవర్ చూపించింది. 2022 వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో 52 కేజీల విభాగంలో పసిడి పతకం సాధించిన సూపర్‌స్టార్.. తాజాగా 2023 ఐబీఏ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో 50 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ గెల్చుకుంది. రెండు సార్లు ఆసియా చాంపియన్‌షిప్స్ విజేత, వియత్నాం బాక్సర్ న్యుయెన్ తి టామ్‌ను 5-0తో ఓడించిన నిఖత్ జరీన్ ఐదుగురు న్యాయమూర్తుల ఏకగ్రీవ చాంపియన్‌గా అవతరించింది. భారత బాక్సింగ్ దిగ్గజం ఎం.సీ మేరీకోమ్ తర్వాత ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో రెండు పసిడి పతకాలు నెగ్గిన భారత బాక్సర్‌గా నిఖత్ జరీన్ రికార్డు నెలకొల్పింది. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్ సైతం బంగారు పతకం దక్కించుకుంది. మహిళల 75 కేజీల విభాగంలో ఆస్ట్రేలియా బాక్సర్ పార్కర్‌ను పాయింట్ల తేడాతో ఓడించిన లవ్లీనా బొర్గొహైన్ 5-2తో ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కెరీర్ తొలి పసిడి పతకం ముద్దాడింది. నీతు గంగాస్ (48 కేజీలు), స్వీటీ బూర (81 కేజీలు), నిఖత్ జరీన్ (50 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు) పసిడి పోరులో పవర్‌ఫుల్ పంచ్‌లు సంధించగా 2023 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత్ నాలుగు స్వర్ణ పతకాలు సొంతం చేసుకుంది. 2006 ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో సైతం టీమ్ ఇండియా నాలుగు పసిడి పతకాలతో సత్తా చాటగా, ఇన్నేండ్ల అనంతరం భారత బాక్సర్ల అత్యుత్తమ ప్రదర్శన ఇదే కావటం విశేషం.

ఎదురులేని నిఖత్ : ఫైనల్లో పసిడి

ఫేవరేట్‌గా బరిలో నిలిచిన నిఖత్ జరీన్.. అంచనాలకు తగినట్టు పోరాడింది. తొలుత వియత్నాం బాక్సర్ క్లీన్ పంచ్‌లు విసిరింది. ఎత్తు ప్రత్యర్థి బాక్సర్‌కు కలిసొచ్చింది. నిఖత్ ఓ జబ్ విసిరింది. నిఖత్‌ను టామ్ కిందపడేసినా.. ఇదేమీ రెజ్లింగ్ కాకపోవటంతో ఎటువంటి నష్టం జరుగలేదు. ఐదుగురు న్యాయమూర్తులు నిఖత్ జరీన్‌కు పదేసి పాయింట్లు ఇవ్వగా.. టామ్‌కు తొమ్మిది చొప్పున పాయింట్లు ఇచ్చారు. 5-0తో తొలి రౌండ్‌లో నిఖత్ పైచేయి సాధించింది. ఇక రెండో రౌండ్లో నిఖత్ ఎల్లో కార్డ్ చవిచూసింది. ఎదురుదాడి చేసిన నిఖత్ లెఫ్ట్ హ్యాండ్ పంచ్‌లతో అదరగొట్టింది. వరుసగా మూడు క్లియర్ పంచులతో అదరగొట్టింది. రెండో రౌండ్‌లో ఇద్దరు జడ్జీలు నిఖత్‌కు ఆధిక్యం ఇవ్వగా.. ముగ్గురు జడ్జీలు ఇద్దరికీ సమానంగా పాయింట్లు ఇచ్చారు. కీలక మూడో రౌండ్లో ఇద్దరు బాక్సర్లు హోరాహోరీగా పోరాడారు. నిఖత్ రైట్‌హ్యాండ్ పంచ్‌లు విసరగా..టామ్ సైతం నిఖత్‌కు గట్టిగా ఓ పంచ్ ఇచ్చింది. మూడు రౌండ్ల అనంతరం ఐదుగురు న్యాయమూర్తులు నిఖత్ జరీన్‌ను 5-0తో ఏకగ్రీవ విజేతగా ప్రకటించారు. 28-27, 28-27, 28-27, 29-26, 28-27తో నిఖత్ జరీన్ స్పష్టమైన విజేతగా అవతరించింది.

లవ్లీనా లవ్లీ పంచ్ : ఒలింపిక్ మెడలిస్ట్

లవ్లీనా బొర్గొహైన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో తొలి పసిడి పతకం సాధించింది. తొలిసారి 75 కేజీల విభాగంలో పోటీపడుతున్న లవ్లీనా బొర్గొహైన్.. గట్టి పోటీని ఎదుర్కొని బంగారు విజేతగా నిలిచింది. పసిడి పోరులో ఆస్ట్రేలియా బాక్సర్ కైట్లిన్ పార్కర్ నుంచి లవ్లీనా తీవ్ర పోటీ చవిచూసింది. తొలి రౌండ్లో ఇద్దరు బాక్సర్లు పంచ్‌లు విసురుకున్నారు. తొలి రౌండ్లో లవ్లీనా వైపు ముగ్గురు జడ్జీలు ఉండగా, పార్కర్ వైపు ఇద్దరు జడ్జీలు నిలిచారు. రెండో రౌండ్లో పార్కర్ దూకుడు చూపించింది. క్లియర్ పంచ్‌లు లేకపోయినా.. జబ్‌లు విసిరింది. రౌండ్ చివర్లో లవ్లీనా క్లీన్ హుక్ పంచ్‌తో మెరిసింది. అయినా, రెండు రౌండ్ల అనంతరం పార్కర్ 2-1తో ముందంజ వేసింది. నిర్ణయాత్మక మూడో రౌండ్లో లవ్లీనా అప్పర్ కట్ పంచ్ కోసం ప్రయత్నించి మిస్ అయ్యింది. పార్కర్ సైతం క్లియర్ పంచ్‌లు విసిరేందుకు ప్రయత్నించి విఫలమైంది. సమవుజ్జీల ఫైట్‌గా జరిగిన రౌండ్లో ఇద్దరూ ఆకట్టుకున్నారు. బౌట్ అనంతరం ఇద్దరు బాక్సర్ సంబురాలు చేసుకున్నారు. ఐదుగురు న్యాయనిర్ణేతలు నిర్ణయాన్ని సమీక్షకు పంపించారు. సమీక్షలో లవ్లీనా బొర్గొహైన్ 5-2తో విజయం సాధించింది. 75 కేజీల విభాగంలో వరల్డ్ చాంపియన్‌గా నిలిచింది.

258 పరుగులు సరిపోలేదు

- టీ20లో దక్షిణాఫ్రికా కొత్త రికార్డు

సెంచూరియన్ : టీ20ల్లో అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేధించిన జట్టుగా దక్షిణాఫ్రికా కొత్త రికార్డు నెలకొల్పింది. ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 258 పరుగులు లక్ష్యాన్ని ఇంకా 7 బంతులు మిగిలి ఉండగానే దక్షిణాఫ్రికా జట్టు అందుకుంది. ఓపెనర్లు డికాక్ 100 పరుగులు (44 బంతుల్లో 8 సిక్స్‌లు, 9 ఫోర్లు)తో కదం తొక్కగా, హెండ్రిక్స్ 68 పరుగులు (28 బంతుల్లో రెండు సిక్స్‌లు, 11 ఫోర్లు)తో విజృంభించారు. ఈ జోడీ తరువాత రోసో (16 పరుగులు), మిల్లర్ (10 పరుగులు) నిరాశపర్చినా కెప్టెన్ మార్క్రమ్ 38 పరుగులు (21 బంతుల్లో సిక్స్, నాలుగు ఫోర్లు), కాల్‌సేన్ 16 పరుగులు (7 బంతుల్లో మూడు ఫోర్లు)తో అజేయంగా నిలిచి జట్టుకు విజయాన్ని అందించారు. 6 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కీలకమైన మూడో మ్యాచ్ ఈ నెల 28న జరగనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. చార్లెస్ 118 పరుగులు (46 బంతుల్లో 11 సిక్స్‌లు, 10 ఫోర్లు) చేశారు. ఒక టీ20 మ్యాచ్‌లో మొత్తంగా 517 పరుగులు నమోదు కావడం ఇదే మొదటిసారి. కాగా, టీ20ల్లో ఇప్పటి వరకూ అత్యధిక పరుగులను ఛేధించిన జట్టుగా ఆస్ట్రేలియా ఉండేది. 2018 ఫిబ్రవరి16న న్యూజిలాండ్‌పై 245 పరుగులను ఆస్ట్రేలియా ఛేధించింది.

ముంబయికే డబ్ల్యూపిఎల్ తొలి టైటిల్

- ఫైనల్లో ఢిల్లీపై 7 వికెట్లతో గెలుపు

ముంబయి: మహిళల ముంబయి ఇండియన్స్ జట్టు సత్తా చాటింది. తొలిసారిగా నిర్వహించిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 7 వికెట్ల తేడాతో విజయదుందుభి మోగించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఢిల్లీ విధించిన 132 పరుగులు లక్ష్యాన్ని ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగా మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేధించింది. లక్ష్య ఛేధనలో ఓపెనర్లు యాస్తికా భాటియా (4), హెయిలీ మాథ్యూస్ (13) నిరాశ పర్చినా నాటొసేవర్ బ్రంట్ (60 నాటౌట్, 55 బంతుల్లో ఏడు ఫోర్లు), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (37, 39 బంతుల్లో ఐదు ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ తోడవ్వడంతో ముంబయి విజయం సాధించింది. హర్మన్ మూడో వికెట్‌గా రనౌట్‌కావడంతో క్రీజ్‌లోకి వచ్చిన అమీలా కేర్ (14) పరుగులతో అజేయంగా నిలిచింది. 19.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయిన ముంబయి 134 పరుగులతో విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్ లానింగ్ (35, 29 బంతుల్లో ఐదు ఫోర్లు), శిఖా పాండే (27 నాటౌట్, 17 బంతుల్లో సిక్స్, మూడు ఫోర్లు), మినహా ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. ముంబయి బౌలర్లలో వాంగ్, హెయిలీ మాథ్యూస్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. అమీలా కెర్ రెండు వికెట్లు సాధించారు. బ్రంట్‌కు ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు లభించింది.

సాత్విక్ జోడీకి టైటిల్

- స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్

బసెల్ : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టి స్విస్ ఓపెన్ మెన్స్ డబుల్స్ చాంపియన్లుగా నిలిచారు. బసెల్‌లో ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో రెండో సీడ్ భారత జోడీ ఘన విజయం సాధించింది. స్విస్ ఓపెన్ సూపర్ 300 టైటిల్‌ను సొంతం చేసుకుంది. టైటిల్ పోరులో చైనా జంటను సాత్విక్, చిరాగ్ జోడీ వరుస గేముల్లో ఓడించారు. 21-19, 24-22తో 54 నిమిషాల థ్రిల్లర్‌లో డ్రాగన్ ద్వయానికి చెక్ పెట్టి టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నారు. తొలి గేమ్‌లో 11-8తో విరామ సమయానికి ముందంజ వేసిన మనోళ్లు.. ద్వితీయార్థంలోనూ దూకుడు తగ్గలేదు. 17-12తో ఆధిక్యంలోకి దూసుకెళ్లి తొలి గేమ్‌ను గెల్చుకున్నారు. సాత్విక్, చిరాగ్ ఇద్దరూ ఆకట్టుకున్నారు. రెండో గేమ్ ఉత్కంఠగా సాగింది. 8-8, 11-11తో థ్రిల్లర్‌ను తలపించింది. 20-18తో ముందున్న సాత్విక్, చిరాగ్‌లు చైనా జోడీకి మూడు మ్యాచ్ పాయింట్లు కాచుకునే అవకాశం కల్పించారు. టైబ్రేకర్‌కు దారితీసిన గేమ్‌లో సాత్విక్, చిరాగ్ చివర్లో పుంజుకున్నారు. 24-22తో రెండో సెట్, స్విస్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో మలేషియా ఓపెన్ సెమీస్‌కు చేరుకున్న భారత జోడీ.. ఇటీవల ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్స్‌లో రెండో రౌండ్లోనే నిష్క్రమించింది. ఈ ఏడాది సాత్విక్, చిరాగ్ జోడీకి ఇదే తొలి టైటిల్.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68